RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :304 ఆదివారం , మార్చి 01, 2026, పేజీలు -20 వెల :5/-

## ప్రజా సంక్షేమమే ధ్యేయం సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు

### రూ101కే దహన సంస్కారాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పట్టణ ప్రజలకు మెరుగైన పురపాలక సేవలు అందించడం, పేద ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడం లక్ష్యంగా సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అధ్యక్షతన మొత్తం 12 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన ప్రధాన అజెండాగా ఈ సమావేశం సాగింది. - మిగతా2లో

# పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

### ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారి గా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల - మిగతా2లో

## మీ ప్రభుత్వం పై తిరగబడండి

### ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్ పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణు కేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో - మిగతా2లో




## యాదగిరీశుడి సేవలో త్రిపుర గవర్నర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రాసేనా రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం కుటుంబసమేతంగా యాదగిరి గుట్టకు చేరుకున్న ఆయన.. వీవీఐపీ అతిథి గృహం నుంచి ప్రధానాలయంలోకి వెళ్లారు.ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు - మిగతా2లో



## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్


**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్ లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న - మిగతా2లో



## వికారాబాద్‌లో విషాద ఘటన

### ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టేబుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సాయిబాబా కాలనీకి చెందిన బసవరాజ్ హోంగార్డుగా పనిచేసి - మిగతా2లో



## మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

### పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు 2లో



## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఫ్రాడ్ కేసులో ఆస్తుల అటాచ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్లాట్ల పేరుతో సామాన్యులను మోసగించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ జోనల్ అధికారులు కీలక చర్యలు తీసుకున్నారు.'సాయి సూర్య డెవలపర్స్' సంస్థకు చెందిన రూ.14.63 కోట్ల విలువైన స్థిరాస్తులను మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ ఆస్తుల్లో సంస్థ - మిగతా2లో

## విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా - మిగతా2లో

## నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు రాష్ట్ర, దేశ నిర్మాణం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదని, అది రాష్ట్ర, దేశ నిర్మాణమని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ - మిగతా2లో





## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ - మిగతా12లో

## రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం మీద విశ్వాసం ఉంది

### రాజ్యసభ సీటు పై వి హనుమంతరావు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తనకు రాజ్యసభ అవకాశం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ అధిష్ఠానం మీద పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు - మిగతా12లో

# పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

-మొదటిపేజీ తరువాయి
పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదం లో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్బఖీలో చేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని. అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు

-మొదటిపేజీ తరువాయి
పట్టణంలోని పేద, నిరుపేద కుటుంబాలకు అంతిమ సంస్కారాల ఖర్చు భారంగా మారుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై కేవలం రూ.101కే దహన సంస్కారాలు నిర్వహించనున్నారు. వైకుంఠధామాల్లో అవసరమైన సౌకర్యాలను మున్సిపాలిటీ సమకూర్చడంతో పాటు, మున్సిపల్ వాహనం ద్వారా మృతదేహ రవాణా సదుపాయాన్ని కూడా కల్పించనున్నారు. ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు గణనీయమైన ఉపశమనం కలిగించనుందని కౌన్సిల్ సభ్యులు పేర్కొన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "పేదల కష్టాలు తెలుసుకుని తీసుకున్న నిర్ణయం ఇది. ఎవరికీ ఆర్థిక ఇబ్బంది లేకుండా గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు జరగాలి. అదే మా సంకల్పం" అని తెలిపారు. ఈ పథకం అమలుకు అవసరమైన నిధులు, నిర్వహణ బాధ్యతలను స్పష్టంగా నిర్ణయించారు.

### మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

పట్టణాన్ని శుభ్రంగా, సుందరంగా మార్చేందుకు పారిశుధ్య నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయించారు. చెత్త సేకరణ, కాలువల శుభ్రపరిచే పనులు, పచ్చదనం పెంపు కార్యక్రమాలకు ఈ నిధులు వినియోగించనున్నారు. "క్లీన్ అండ్ గ్రీన్ సిరిసిల్ల" లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. నీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నిర్వహణ పనులకు మరో రూ.10 లక్షలు కేటాయించారు. పైపులైన్ మరమ్మతులు, మోటార్ల సంరక్షణ, నీటి నిల్వ ట్యాంకుల శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టనున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వార్డుల్లో వీధి దీపాల మరమ్మతులు, కొత్త లైట్ల ఏర్పాటు కోసం రూ.5 లక్షలు కేటాయించారు. చీకటి ప్రాంతాలు లేకుండా ప్రజలకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అదనంగా, మున్సిపల్ శాఖకు చెందిన వాహనాల మరమ్మతులు, సంరక్షణకు ప్రత్యేక నిధులు మంజూరు చేశారు.

### పారదర్శక పాలన ప్రజల భాగస్వామ్యం

సమావేశంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించారు. ప్రతి వార్డులో ప్రజా ప్రతినిధులు సమీక్ష సమావేశాలు నిర్వహించి సమస్యలను గుర్తించాలని తీర్మానించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదిర్ పాషా మాట్లాడుతూ, "కౌన్సిల్ ఆమోదించిన ప్రతీ నిర్ణయాన్ని సమయపాలనతో అమలు చేస్తాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు. రూ.101కే దహన సంస్కారాల నిర్ణయం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేద కుటుంబాలకు ఇది పెద్ద ఊరటగా మారనుందని వారు అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రజల నమ్మకాన్ని మరింత పెంచనున్నాయి. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సిరిసిల్ల మున్సిపాలిటీ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

-మొదటిపేజీ తరువాయి
కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు.ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం. వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోట్గిబుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి.మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కార్యక్రమంలోహెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

-మొదటిపేజీ తరువాయి
కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్‌ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు.

## నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు రాష్ట్ర, దేశ నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి
బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ అండ్ జనరల్ కౌన్సిల్ మీటింగ్-2025-26 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అభివృద్ధికి నిర్మాణ రంగం కీలకమని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్లకు మంత్రి సూచించారు. ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి, బడ్జెట్ కేటాయిస్తాయి, ప్రాజెక్టులను ప్రకటిస్తాయని కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మాత్రం బిల్డర్లేనని అన్నారు. బిల్డర్లు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయని, వంతెనలు దూరాన్ని తగ్గిస్తాయని అన్నారు. బిల్డర్లు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయని అన్నారు. అందుకే నిర్మాణ రంగం అంటే తన వరకు కేవలం కాంట్రాక్టు కాదని, దేశ, రాష్ట్ర నిర్మాణమని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి పునాది మౌలిక వసతులేనని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రోడ్లు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయని, కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదని, చుట్టుపక్కల జిల్లాల్లో అభివృద్ధికి మార్గాలు వేస్తుందని అన్నారు. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# మీ ప్రభుత్వం పై తిరగబడండి

-మొదటిపేజీ తరువాయి
ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విముక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందిం చేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాల ని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళ్లల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.

# యాదగిరీశుడి సేవలో త్రిపుర గవర్నర్

-మొదటిపేజీ తరువాయి
ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సంప్రదా య రీతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోకి తీసుకెళ్లి స్వయంభు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి ప్రధానార్చక బృందం వేద ఆశీర్వచనం చేయగా ఏవో భవానీ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# వికారాబాద్‌లో విషాద ఘటన

-మొదటిపేజీ తరువాయి
అతని మూడో కుమార్తె బలిజ దివ్య 2020వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. గత ఐదేళ్లుగా వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బలిజ దివ్య మృతదేహం వద్ద ఒక సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ప్రియమైన అమ్మ, నా కుటుంబసభ్యులు నేను ఇటువంటి నిర్ణయం తీసుకున్నందుకు నన్ను క్షమించండి. నా చావుకు ఎవరు కారణం కాదు. మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేక ఈ రాంగ్ స్టెప్ తీసుకుంటున్నా. అమ్మా.. నీకు నేను భారం కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నా. నాన్న ఉంటే బాగుండే అమ్మ. నాన్న లేనందుకే నీకు ఇన్ని కష్టాలు. నన్ను క్షమించు అమ్మా' అని అందులో రాసి ఉంది. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బలిజ దివ్య ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

-మొదటిపేజీ తరువాయి
దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఫ్రాడ్ కేసులో ఆస్తుల అటాచ్

-మొదటిపేజీ తరువాయి
ఈ ఆస్తుల్లో సంస్థ పేరుతో రిజిస్టర్ అయి ఉన్న పలు భూములు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సాయి సూర్య డెవలపర్స్ ప్రొప్రైటర్ సతీష్ చంద్ర గుప్తా, మరికొందరి పై తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. నిందితులు ప్రజల నుంచి డబ్బు వసూలు చేసి, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేశారని పోలీసుల చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఈడీ దర్యాప్తులో మరిన్ని సంచలన విషయాలు వెలుగుచూశాయి. సతీష్ చంద్ర గుప్తా, ఆయన అనుచరులు అనుమతులు లేని లేవుట్లను చూపించి, ఒకే ప్లాట్‌ను వేర్వేరు వ్యక్తులకు విక్రయించినట్లు తేలింది. సరైన ఒప్పందాలు లేకుండానే బాధితుల నుంచి భారీగా నగదు వసూలు చేశారు. బాధితుల నుంచి చెక్కులు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్లు, నగదు రూపంలో సేకరించిన మొత్తాన్ని నిందితులు దారి మళ్లించారు. ఈ నిధులను నేరుగా కాకుండా.. తమ కుటుంబ సభ్యులు, బినామీ సంస్థల పేర్లతో ఉన్న అనేక బ్యాంక్ ఖాతాల్లోకి మళ్లించి (లేయరింగ్) మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ గుర్తించింది. ఇలా అక్రమంగా ఆర్జించిన రూ.14.63 కోట్ల విలువైన ఆస్తులను ప్రస్తుతం ఈడీ జప్తు చేసింది. రియల్ ఎస్టేట్ రంగంలో జరుగుతున్న మోసాలను అరికట్టడంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మోసపోయిన మదుపరుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా దర్యాప్తు కొనసాగుతోందని, ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో విచారణ జరుపుతున్నామని ఈడీ వర్గాలు వెల్లడించాయి.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుడే లక్ష్యం పనిచేస్తున్న పి&జి శిక్షా

- 20 సంవత్సరాల నుండి కోటికి పైగా శిక్షణ కార్యక్రమాలు
- విద్యార్థులకు సూచనలు చేసిన సినీనటీమణులు ప్రణీత,సమీరా రెడ్డి.

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 28



దేశవ్యాప్తంగా ప్రాథమిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడానికి రెండు దశాబ్దాలకు పైగా నిరంతరాయంగా కృషి చేస్తున్న పిజి శిక్ష లక్ష్యంతో సాగుతున్న ప్రత్యేక శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా సినీ తారలు ప్రణీత , సమీరా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా,కడ్తాల్ మండలం మైసిగండి లోని గిరిజన ప్రభుత్వ పాఠశాలలో పి జి శిక్షణ అందిస్తున్న ఎర్స్ లేర్నింగ్ గ్యాప్ లక్ష్యంతో కోటి మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందని దేశంలోని వెనుకబడిన ప్రాంతాల చిన్నారి విద్యార్థుల చదువును మెరుగు పరచడమే లక్ష్యంగా తమ కృషిని కొనసాగిస్తోందనీ చదువులో వెనుకబడటం అనే సమస్యపై గళమెత్తుతూనే ఒక తరగతి గది నుండి కోటి ప్రయాణాల వరకు దేశవ్యాప్తంగా కోటి మంది పిల్లలను చేరుకుని, వారి జీవితాల్లో సానుకూల మార్పును తెచ్చినట్లు ప్రకటించింది. గత రెండు దశాబ్దాలుగా పాఠశాలల మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా, మారుతున్న విద్యా వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా అభ్యసన లోపాలను నివారించడం వాటిని సరిదిద్దడంపై దృష్టి సారించి సమగ్రమైన మార్పులను తీసుకొస్తున్నట్లు పి జి ఇండియా సీనియర్ డైరెక్టర్ రజత్ బ్రార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ తారలు సమీరారెడ్డి, ప్రణీత మాట్లాడుతూ. చదువులో వెనుకబాటుతనం ఎక్కడైతే ఎక్కువగా కనిపిస్తుందో సరైన సహాయం అందిస్తే ఎక్కడైతే గొప్ప మార్పు వస్తుందో అటువంటి ప్రాంతాలకు ప్రతీకగా ఈ పాఠశాల ను వేదికగా ఎంచుకున్నారు. కేవలం చదవడమే కాకుండా అర్థం చేసుకుంటూ చదవడం ఎంత ముఖ్యమో వివరించడానికి విద్యావేత్తలు, భాగస్వాములు నిపుణు లు వెల్లడించారు.పి జి డైరెక్టర్ రజత్, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న రేవంత్ ప్రభుత్వం ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 28



దమ్మపేట మండలం గండుగలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ ప్రభుత్వం 88,10,208 /- రూపాయలతో మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం అండగా నిలబడి ఆర్థిక భారం తగ్గిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందని స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు మహిళలు ఆర్థికంగా బలపడితే వారి కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలపై ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు చట్టపరంగా నిర్దేశించిన వయస్సు (18 సంవత్సరాలు) వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని సూచించారు బాల్యవివాహాలు చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలను గౌరవిస్తూ తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి , రావు గంగాధర్ రావు , ఎర్రా వసంతరావు , పగడాల రాంబాబు , వంకా జానకిరాముడు, కూరం అర్జునరావు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు ఎమ్మార్వో రామ్ నరేష్ , ఆర్ఐలు బిక్షమయ్య , వీరాస్వామి, జూనియర్ అసిస్టెంట్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక నాయకులు గట్ల రమేష్, నెల కంటి రాము, కవ్వం పెల్లి సతీష్ లకు కు ఘన సన్మానం

గోదావరిఖని, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).



సినీ హీరోల అభిమాన సంఘాల నాయకులు గా ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాలు చేసి ఆపద సమయంలో మేమున్నామంటూ ఎటు వంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తున్న సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు 53వ డివిజన్ కార్పొరేటర్ గట్ల రమేష్ ని సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక నాయకులు 38వ డివిజన్ కార్పొరేట ర్ నెల కంటి రాము ని కార్పోరేటర్లు గా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పెద్దపల్లి జిల్లా సభ్యులుగా నియమితులైన సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కవ్వం పెల్లి సతీష్ ని సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమ్మ పరివార్ ఆశ్రమంలో ఘనంగా సన్మానం చేసి పిల్లలకు భోజన నిమిత్తం 50 కేజీల రైస్ బ్యాగ్స్ అందించి స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో అభిమాన సంఘాల ఐక్యవేదిక నాయకులు మెరుగు శ్రీనివాస్, బొమ్మక్క ప్రసాద్,అల్లకుంట రాజేందర్, పంజా అశోక్, ధావురవేణి రవీందర్ రావు, సి పెల్లి మారుతి, వీరబోయిన సాయి, శశి భూషణ్, చాంద్ మున్నా, గూడూరి ప్రసాద్, భరత్, రవి, దేవేందర్ అధిక నాయకులతో పాటు ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కంచిరావుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్





- విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా నిలిచిన సైన్స్ ఎగ్జిబిషన్
- చిన్నారుల చిట్టి ప్రయోగాలు పెద్ద ఆవిష్కరణలకు నాంది
- ప్రయోగాల పండుగగా మారిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 28:

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల బాలబాలికలు వివిధ అంశాలతో అద్భుతమైన సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్, గణితం, సోషల్ సైన్సెస్, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం తదితర విభాగాలకు సంబంధించిన ప్రయోగాలను ప్రదర్శిస్తూ తమ శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని చాటుకున్నారు. ప్రదర్శనలో మొత్తం 36 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వాటిలో వాటర్ ప్యూరిఫికేషన్, వాటర్ డిస్పెన్సర్, విలేజ్ ప్రొడక్షన్, విండ్ మిల్, ఆక్సిజన్ – కార్బన్ డయాక్సైడ్ బరువుల తులన, పుష్ప భాగాలు, నైట్రోజన్ సైకిల్, బజ్ గేమ్, డైజెస్టివ్ సిస్టమ్, రెస్పిరేటరీ సిస్టమ్ తదితర అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు శ్రీదేవి, బి.రాజు, పి.అనురాధ, మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం, చిన్న వయసులోనే శాస్త్ర సాంకేతిక అంశాలపై ఆసక్తిని పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సమాజ పురోభివృద్ధికి బాలబాలికల చిన్న చిన్న ప్రయోగాలు భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలకు మార్గదర్శకాలు అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేష్ బాబు, సాయి రేణు, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, చంద్రశేఖర్, ఫాతిమా, శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అద్భుత ప్రదర్శన చేసిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులతో అభినందించింది.

# కొత్తగూడ మండల కేంద్రంలో నూతన ఆధార్ కార్డు కేంద్రం ప్రారంభం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, స్థానిక కొత్తగూడా మండల కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో,మండల విద్యాశాఖ గుమ్మడి లక్ష్మీనారాయణ సారధ్యంలో, ఈ కేంద్రం ప్రారంభం చేశారు. ఈ ఆధార్ కేంద్రంలో నూతనంగా ఆధార్ కార్డును, ఆధార్ కార్డు లోని తప్పులను, అదేవిధంగా ఆధార్ కార్డు అప్డేట్స్ ఎటువంటి సవరణ అయినా ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు, ప్రైవేటు వ్యక్తులకు కూడా ఈ ఆధార్ కేంద్రంలో పై సేవలను వినియోగించుకోవాలని, పూర్తి వివరాలకు 7993980211 రూప్ లాల్ మొబైల్ నెంబరును సంప్రదించాలని, మండల విద్యాశాఖ గుమ్మడి లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# ఈసం వారి ఇలవేల్పు ముత్తిరాజి జాతర


- ప్రత్యేక పూజలు నిర్వహించిన ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం- ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, ములుగు నియోజక వర్గం కొత్తగూడ మండల ంలోని ఎదుల్ల పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న, ఈసం వారి ఇలవేల్పు జాతరలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ములుగు నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి. ఈ సందర్భంగా ఈసం వారి వంశస్థులు ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఈసం వంశస్థులు, కొత్తగూడ మండల పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఘనంగా ముస్కాన్‌పేటలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం





ఇల్లంతకుంట ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట, మండలంలోని ముస్కాన్‌పేట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరుగుతున్నాయి. శనివారం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణం తిలకించారు.ఈ సందర్భంగా దేవాలయ స్థాపన, నిర్మాణ విశేషాలు, చరిత్ర అంశాలతో రూపొందించిన గుడి చరిత్ర పుస్తకాన్ని కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు పలువురు విడుదల చేయగా, తొలి ప్రతిని పున్నం దేవవ్వ రాజేశం దంపతులు స్వీకరించారు. వారు ఆలయానికి రూ.10,016లను విరాళంగా అందజేశారు.కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం రాజి రెడ్డి నిర్వహించారు, సన్నాయి మేళం ఉప్పల అమరేందర్ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ బద్దం హనుమంత రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,పురోహితులు లక్ష్మీనరసింహ స్వామిదాస్ , గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## జిల్లాలో స్విమ్మింగ్ పూల్‌లో కోచ్ కొరకు అర్హులైన క్రీడాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానించుట

సంగారెడ్డి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) యూస్ ప్రతినిధి...



జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం, సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రాజీవ్ పార్క్ పక్కన, ఉన్న స్విమ్మింగ్ పూల్ నందు స్విమ్మింగ్ కోచ్ నియామక కొరకు అర్హత కలిగిన NIS 1st ఎమ్మితీ సర్టిఫికెట్ లేదా సర్టిఫికెట్ కోర్సు చేసి 40 సంవత్సరాలలోపు ఉన్న క్రీడాకారులు స్విమ్మింగ్ కోచ్ కొరకు దరఖాస్తుల ను కోరనైనది. అర్హత కలిగిన కోచ్ సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి దరఖాస్తు ఫారంను తేదీ: 07-03-2026 లోపు జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయము, న్యూ కలెక్టరేట్ సంగారెడ్డి నందు స్వయంగా ఇవ్వ గలరు. మిగతా వివరాలకు 7981798957 ను సంప్రదించగలరు.

## పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పోతారంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

స్థానిక పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పోతారం పాఠశాల ప్రాంగణంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు అద్భుతమైన వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో విద్యార్థులు నీటి శుద్ధి, జనతా ఫ్రిడ్జ్, అగ్నిపర్వతం, నీటి చక్రం,నీటి ఆమ్ల, మొక్కల బాగాలు వంటి అంశాలపై తమ మేధస్సుకు పదును పెట్టి తయారు చేసి రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ఆసక్తిగా ప్రదర్శించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం కోసం Spell Bee మరియు సైన్స్ మారథాన్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ బహుమతుల ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయోగాల ద్వారా నేర్చుకోవడం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. వారిని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు దిశానిర్దేశం చేయగా, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లల ప్రోత్సహించారు .

## నార్సింగి శ్రీ సాయి పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండలంలోని నార్సింగి గ్రామంలో శ్రీ సాయి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల నమూనాలతో ప్రదర్శన చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకునేలా చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ ఎఫెక్ట్, జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో వివిధ రకాల నమూనాలు చేసే ప్రదర్శించడం జరిగిందని వాటిని పరిశీలించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ నరేష్, ఆస్కారం, శివకుమార్, ఉపాధ్యాయులు వినోద్, శ్రీవాణి, రాజ్యలక్ష్మి, సింధూర, శాంతకుమారి, చైతన్య, స్వాతి, హర్ష, శృతి, పూజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం..

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక)




విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి వివిధ రకాల నమూనాలతో ప్రదర్శనలు నిర్వహిం చామని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. శనివారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా జాతీయ దినోత్సవం జరుపుకున్నారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివిరామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను ప్రకటించిన జ్ఞాపకార్థంగా సైన్స్ దినోత్సవం జరుపు కుంటున్నామన్నారు. విద్యార్థులు వివిధ నమూనాలు తయారుచేసి వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిటలా క్ష్మప్ప సుమన్ ఉపాధ్యాయులు దుర్గ.షీలా.విలాస్.అనురాధ. పల్లవి. అపూర్వ.ఇందిరా.వనజ.సుజాత.రేణుక,కృష్ణవేణి.స్రవంతి.నిర్మల.గౌతమి. సునీత.ప్రియాంక.విజయ.జ్యోతిరాజు.కృష్ణ.తదితరులుపాల్గొన్నారు

# ఆమనగల్లు శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు పోదామా

- నేటి నుండి ప్రారంభం కానున్న జాతర
- రాష్ట్రంలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు
- అగ్నిగుండాలు నంది వాహన సేవ ప్రత్యేక ఆకర్షణ
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులను తలెత్తకుండా సర్వం సిద్ధం
- క్రీడలకు మారుపేరుగా నిలిచిన జాతర
- దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్

వేములపల్లి ఫిబ్రవరి28 తెలంగాణ పత్రిక:



కాకతీయ కాలం నుండి ప్రసిద్ధి,కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా పేరుగాంచిన శ్రీ రామలింగేశ్వర జాతర రానే వచ్చింది. రాష్ట్రంలోనే నాలుగో జాతరగా గుర్తింపు పొందిన జాతరగా నిలిచింది.నేటి నుండి జాతర అట్టహాసంగా ప్రారంభం కానుంది. గణపతి పూజతో ప్రారంభమై నాలుగు రోజులపాటు జాతర జరగనుంది.ఈ జాతర పురాతన కాలం నుండి క్రీడలకు మారుపేరుగా నిలిచింది.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కృపను పొందనున్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జాతరను ఆదివారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించనున్నారు. జాతర రెండవ రోజు గణపతి పూజ, ధ్వజారోహణం సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఎదుర్కోలు నిర్వహించడం జరగనుంది. మూడవరోజు సంస్కృతిక కార్యక్రమాలు, స్వామి వారి కళ్యాణం వైభవంగా గ్రామ పురోహితులు నారాయణ సూరి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ శివపార్వతుల కళ్యాణం కమనీయంగా జరగనుంది.జాతర నాలుగవ రోజు అగ్నిగుండాలు, శ్రీ భద్రకాళి అమ్మవారికి బోనాలు శర్మ సమర్పించడం జరుగుతుంది. జాతరలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. శివపార్వతుల కళ్యాణంలో దంపతులు పాల్గొని స్వామి వారి కృపను పాలుపంచుకుంటారు. కళ్యాణంలో ఇరువురు దంపతులు ఒకరికి ఒకరు తీర్థప్రసాదాలను ఇచ్చిపుచ్చు కుంటారు. దేవాలయ ప్రాంగణంలో పురాతన కాలం నుండి అగ్నిగుండాలు నిర్వహించడం ఆనవాయితీగా నిలిచింది. భక్తులు పెద్ద ఎత్తున అగ్నిగుండాల నుండి వెళ్లడం. నంది వాహన సేవను పట్టుకొని భక్తులు కోరిన కోరికలు తీరాలని మొక్కులు తీర్చుకుంటారు. అలాగే జాతరలో కబడ్డీ,ఎడ్ల పందాలు, క్యారమ్స్, కోలాటం,చెస్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ను, నగదును అందిస్తారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వం సిద్ధం చేశామని తెలిపారు. జాతరకు వచ్చే క్రీడాకారులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గుట్ట పరిసర ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మిర్యాలగూడ -వయా భీమారం 5 నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోనే శ్రీ రామలింగేశ్వర జాతర నాలుగో స్థానంలో పెద్ద జాతరగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాలు సుందరంగా మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మంత్రుల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కులాలకు, మతాలకు అతీతంగా జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# హుజూరాబాద్ గడ్డ పై బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవడం ఖాయం ప్రణవ్

- మతి భ్రమించి,వ్యక్తిగత ఇమేజ్ కోసం అత్యుత్సాహంతో దేవతల సాక్షిగా కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయం.
- మతం పేరుతో కరీంనగర్ సీపీనీ దూషించింది నిజం కాదా?
- ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ సామెతకు ఉదాహరణ కౌశిక్ రెడ్డి..
- ఎన్నికల ముందు చెప్పాం,చెప్పిన ప్రకారం హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేశాం..
- కౌశిక్ రెడ్డిపై ఉన్న కేసులన్నంటినీ సిబిడితో విచారణ చేయించాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివాదాలకు దూరంగా,అభివృద్ధికి దగ్గరగా నిధులు మంజూరు.

హుజురాబాద్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)



కొన్ని రోజులుగా కౌశిక్ రెడ్డి వివిధ చానెల్ లో ఇచ్చిన ఇంటర్వ్యూలు చూస్తుంటే అతనికి మతి స్థిమితం పూర్తిగా కోల్పోయినట్టు మెదడు మోకాలిలోకి వచ్చి,వ్యక్తిగత ఇమేజ్ కోసం అధికారులను దూషించడం,ఆపై తన మాటే నెగ్గాలి అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాడని కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా నిజం లేదని,అవన్నీ బోగస్ ముచ్చట్లనీ అన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 98 మంది లబ్ధిదారులకు 36 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను 5 మండలాల పరిధిలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాట్లాడితే కేసులు పెడుతున్నారని అనే కౌశిక్ రెడ్డి తన కేసుల విషయంలో ప్రజల కోసం కోట్లాడితేనో,ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటేనో కేసులు పెట్టలేదని,వ్యాపారస్తులను,ఇక్కడున్న ఇసుక క్వారీల యజమానులను,ప్రతి ఒక్కరిని బెదిరించి అక్రమాలకు పాల్పడితే వారే స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్ కి వెళ్లి కేసులు పెట్టారని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లుగా ప్రజలకు అందిస్తున్నామని,ప్రజా ప్రభుత్వంలో హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని,ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయగా దాన్ని జీర్ణించుకోలేని కౌశిక్ రెడ్డి ఆగం ఆగం అవుతున్నారని అన్నారు.ఇకపై హుజురాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ ఉండదని భూస్థాపితమయ్యిందని అన్నారు.

ముఖ్యమంత్రిపై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే సహించం..

పెద్దవారితో పోల్చుకుంటే పెద్దోడైపోతామని కౌశిక్ రెడ్డి పగటి కలలుకంట ున్నాడని,ఎన్నికలైన,ఇతర విషయాల్లో దూరి అనవసరపు ఇష్యూలో కలగచేసుకొని తన పరువు పోగొట్టుకోవడమే కాదు హుజురాబాద్ పరువు కూడా తీస్తున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు ప్రణవ్.ముఖ్యమంత్రిపై ఇంకోసారి చిల్లర వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.కేసీఆర్ బయటికి వస్తే ఏదో అయిపొద్దని చెప్పే కౌశిక్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బకు ఫార్మ్ హౌస్ కే పరిమితం అయ్యారని,కేసీఆర్ బయటికి వచ్చిన ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చి మళ్ళీ ఫామ్ హౌస్ కే పరిమితం చేశారని గుర్తుచేశారు.పదేళ్ల రాష్ట్రాన్ని చిన్నా బిన్నం చేసి మళ్ళీ అధికారం కోసం వాళ్ళు మాట్లాడే మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

పోలీసుల విషయంలో కౌశిక్ రెడ్డి తన ప్రవర్తన మానుకోవాలి..

ఇటీవల వీణవంక సమ్మక్క సారలక్క జాతర విషయంలో పోలీసులపై కౌశిక్ రెడ్డి చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చట్ట ప్రకారం హైకోర్టు ఆదేశాల మేరకు వారు నడుచుకున్నారని,కౌశిక్ రెడ్డి చెప్పినట్టు వినడానికి,నడవడానికి ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని,ప్రజా ప్రభుత్వమని అన్నారు.ఒక మహిళ అధికారిని పట్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సోషల్ మీడియాలో ట్రోల్ చేయడంపై అతని సంస్కారానికే వదిలేస్తున్నామని అన్నారు.మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోలీసులకు ట్రైనింగ్ ఇస్తా అనడం కాదు ముందుగా మీ కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు ఎవరితో ఎలా మాట్లాడాలో నేర్పలేదాఅని ఈ విషయంలో కౌశిక్ రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచించారు.

మతం పేరుతో కరీంనగర్ సీపీనీ దూషించింది నిజం కాదా?ఈ విషయంపై కేటీఆర్,హరీష్ రావు బీఆర్ఎస్ స్టాండ్ ఏంటో చెప్పాలి.

కౌశిక్ రెడ్డి ఒక ముస్లిం అధికారినీ పట్టుకొని కులం పేరుతో దూషించింది నిజం కాదా అని,ఈ విషయంపై కేటీఆర్ హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ స్టాండ్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు ప్రణవ్.బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కేటీఆర్,హరీష్ రావు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు తక్షణమే హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,వైస్ చైర్మన్ అంజలి,కౌన్సిలర్లు,మార్కెట్ చైర్మెన్ లు, దేవాలయ చైర్మెన్ లు,డైరెక్టర్లు,మండల,పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు ,యువజన విభాగం నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాణినికేతన్ హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి వి రమణ కాంతి కిరణాలపై నిర్వహించిన పరిశోధన ఫలితంగా “రామన్ ప్రభావం”ను కనుగొన్న ఫిబ్రవరి 28ను జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు స్వయంగా రూపొందించిన శాస్త్రీయ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రం లేని ప్రపంచాన్ని ఊహించలేమని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, రమేష్, సంతోష్, తిరుపతి, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, స్వాతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## రైకోడ్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ది మానేయ గారి పదవి విరమణ మహోత్సవం

సంగారెడ్డి 28 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలం విద్యాశాఖ అధికారి ఎంఈఓ టి.మానేయ గారు ఈరోజు గౌరవప్రదంగా పదవి విరమణ పొందారు. ఆయన తన ఉద్యోగ జీవితంలోని చివరి రోజు అయినప్పటికీ కూడా అదే అంకితభావం, కర్తవ్యా నిబద్ధతతో పాఠశాలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ నిర్వహించడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. సేవే లక్ష్యంగా, విద్యార్థుల అభ్యున్నతి ధ్యేయంగా ఆయన చేసిన సేవలు మండల విద్యారంగంలో జిరాస్మరణీయంగా నిలిచిపోతాయి. టి. మానేయ గారు చేసే సేవా కాలమంతా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా నాణ్యత పెంపు, ఉపాధ్యాయుల ప్రోత్సవం, విద్యార్థుల హాజరు మరియు ఫలితాల మెరుగుదల కృషి కోసం చేశారు. సమగ్ర శిక్షణ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్యావోత్సవం, క్రీడా మరియు సంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రతి పాఠశాలలో విద్యార్థి ఒకరి కూడా చదువు ఆగిపోకూడదని సంకల్పంతో ప్రత్యేక పరివేక్షణలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేస్తూ తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతను పాటిస్తూ మండల విద్యా వ్యవస్థను సుస్థిరంగా తీర్చిదిద్దారు. ఆయన నాయకత్వంలో రాయకోడు మండలంలోని పాఠశాలలు విద్యా ఫలితాలలో మెరుగైన ప్రగతి సాధించాయి. ఈ సందర్భంగా పంపాడు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీమతి ఐ.సంగీత



గారు, టీచర్లు శ్రీ విజయ్ కుమార్ గారు, శ్రీమతి అరుణ, ఎంపీపీ ఎస్ రైకోడ్ బి. శ్రీనివాస్, ఎంపీపీ ఎస్ పంపాడు టీచర్లు శ్రీమతి సౌజన్య, శ్రీ రాజ మల్లేశం తదితరులు టి మానేయ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఆయన ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఆకర్షించారు. రైకోడ్ మండల విద్యా కుటుంబం తరపున టీ. మానేయ గారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## స్మృతివనం హామీపై ఆశగా చూస్తున్న అభిమానులు తెలంగాణ స్వరానికి శాశ్వత గుర్తు అవసరం

- హామీల హడావుడి కవికి మాత్రం నిశ్శబ్ద గౌరవం
- సేకరణ: ఎం.గోపాలకృష్ణ రిపోర్టర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 28:

తెలంగాణ ఆత్మగౌరవానికి స్వరం అందించిన ప్రముఖ కవి అందెశ్రీ మరణించి 110 రోజులు గడిచినా ఆయన సమాధి నిర్మాణం ఇంకా ప్రారంభం కాకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. స్మృతివనం నిర్మిస్తామని, సమాధిని ఘనంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆ హామీలు ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ రాసిన గీతాలు ప్రజల్లో జ్వాలలు రేపాయి. గ్రామీణ భాషలో మట్టివాసనతో రాసిన ఆయన పదాలు ఉద్యమానికి ఊపిరి పోశాయని సాహిత్య వేత్తలు గుర్తుచేస్తున్నారు. అలాంటి కవికి మరణానంతరం కనీస గౌరవం కూడా దక్కకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తరపున వచ్చిన హామీలపై కూడా ఇప్పుడు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. మైకుల్లో మాటలు మార్మోగినా, సమాధి వద్ద మాత్రం ఒక్క ఇటుక కూడా పేర్చకపోవడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. హామీలు ఇచ్చేప్పుడు స్పీడు అమలు చేయేప్పుడు సైలెన్స్ అన్నట్లుగా పరిస్థితి ఉందని వ్యంగ్య వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అందెశ్రీ కేవలం గేయరచయిత మాత్రమే కాదు, తెలంగాణ భావజాలానికి ప్రతీకగా నిలిచిన కవి.



ఆయన పాటలు సభల్లో నినాదాలుగా, ఉద్యమాల్లో ఆయుధాలుగా మారాయి. అలాంటి వ్యక్తి జ్ఞాపకాన్ని నిలబెట్టడంలో ఆలస్యం జరుగుతుండటం ప్రభుత్వ నిర్లక్ష్యంగా భావిస్తున్నామంటూ ప్రజలు, సాహిత్యవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాటలతో కాకుండా కార్యాచరణతో కవికి గౌరవం ఇవ్వాలని, సమాధి నిర్మాణాన్ని తక్షణం ప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ గౌరవాన్ని గీతల్లో నిలబెట్టిన అందెశ్రీకి తగిన స్మారకం ఎప్పుడొస్తుందో అన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# టైలర్లకు అండగా ఎమ్మెల్యే జారె

- కుట్టు మిషన్ల పంపిణీ, బాధిత కుటుంబాలకు పరామర్శ

అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక.

ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా అశ్వారావుపేట మండల కేంద్రంలో టైలర్స్ యూనియన్ సభ్యులు నిర్వహించిన వేడుకల్లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టైలర్ల సేవలను ప్రశంసిస్తూ వారికి అభినందనలు తెలిపారు. పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నల్లబోతుల వరలక్ష్మి, ఊడ ఉమాదేవి లకు ఎమ్మెల్యే తన స్వంత నిధులతో రెండు కుట్టు మిషన్లను ఉచితంగా అందజేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మినుగుల సుశీలను పరామర్శించి, ఆమెకు మెరుగైన వైద్యం అందేలా అన్ని విధాల సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. తరువాత ఎర్రంశెట్టి రంగనాథ్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ





కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, ఒకటో వార్డ్ కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్ మరియు వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానం పై అవగాహన

అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక.

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంటలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు మాట్లాడుతూ, నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్ జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విజ్ఞానం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమ విశేషాలు సైన్స్ ఉపాధ్యాయులు వసంత, ప్రసాద్‌లతో పాటు ఎన్.జి.సి, కో–ఆర్డినేటర్ ఎం. పద్మ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించబడ్డాయి. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ మరియు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సునంద రెడ్డి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శాస్త్రీయ ఆలోచన విధానం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని తెలిపారు. పోటీలు, విద్యార్థుల ప్రతిభ




ప్రదర్శన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సభ్యులు రాజ్యలక్ష్మి, బాబు రావు, బాలు, సుశీల, మోతీలాల్, మీరా సాహెబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కుల మత బేధాలు లేకుండా జీవించాలి

ఊర్కొండ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండపేటలో శనివారం రోజు శ్రీ శ్రీ శ్రీ హరి హర్ష్ణనక్షేత్ర దేవాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కుల మత బేధాలు లేకుండా జీవించాలని గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ రెవెన్యూ అధికారులు ఆర్ఐ రాఘవేందర్,గ్రామ పట్వారీ మరియు పోలీసు అధికారులు హెడ్ కానిస్టేబుల్ మహమూద్ పాషా సమక్షంలో అవగాహన సదస్సు నిర్వహించారు.వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాల్లో కులాల, మతాల పేరుతో ఎవరిని కూడా అడ్డు పడకూడదని భారత రాజ్యాంగం ప్రకారం అందరూ సమానమే అని అన్నారు.మనమందరం సమానమే అని అందరూ కలిసికట్టుగా ఉండాలని గ్రామ సర్పంచ్ అన్నారు.ఇప్పటి వరకు అలాంటి సంఘటనలు జరగలేదని ముందు కూడా జరగవని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు చిత్తనూరి ప్రకాష్, ఆలయ పూజారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ యుపిఎస్ దుంపేటలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

స్థానిక ఎంపీ యుపిఎస్ దుంపేట పాఠశాల ప్రాంగణంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు అద్భుతమైన వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ముఖ్య అతిథి సందేశం ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ మల్యాల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ఆయన ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రయోగాల ద్వారా నేర్చుకోవడం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. కార్యక్రమ విశేషాలు వైవిధ్యభరితమైన నమూనాలు: విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి, నీటి శుద్ధి వంటి అంశాలపై తమ మేధస్సుకు పదును పెట్టి తయారు చేసిన మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు దిశానిర్దేశం చేయగా, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లల ఉత్సాహాన్ని చూసి మురిసిపోయారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రమే దేశాభివృద్ధికి మూలాధారం. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని అన్నారు.

## బోధన్ ఆర్టీసీ డిపోలో ఉద్యోగి ఆత్మహత్య య త్నం. కాపాడిన తోటి ఉద్యోగస్తులు..



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. ఫిబ్రవరి 28..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోనిశ్రీ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడనీ కీ ప్రయత్నించగా అడ్డుపడి కాపాడారు ఆర్టీసీ డిపోలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది రాత్రి పగలు తేడా లేకుండా డ్యూటీలు వేస్తున్నారని దీంతో ఆ ఉద్యోగి పనస్థాపానికి గురై ఆర్టిసి డిపోలో పల్లె ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేశాడు. అక్కడే ఉన్న ఆర్టీసీ ఉద్యోగులు చూసి వెంటనే ఆయనను కాపాడారు త్రుటిలో తప్పిన ప్రమాదం ఆర్టీసీ ఉద్యోగి గురించి సమాచారం ఇవ్వడంతో డిపో మేనేజర్ స్పందించి ఆ ఉద్యోగికీ నచ్చజెప్పి వివరణ తీసుకున్నానంతరం ఆ ఉద్యోగికి నాకు చెప్పి ఇంటికి పంపించడం జరిగింది ఈ ఘటన స్థానిక ఆర్టీసీ డిపోలో చేర్చనీయంశంగా మారింది డిపోలో ఏది జరిగిన మేనేజర్ బాధ్యత వహించాల్సి వస్తుంది. తోటి ఉద్యోగస్తుల బాధలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వారిని ఇబ్బంది పెడితే చివరికి ఎవరో ఒకరు ఇలా ఆత్మహత్య చేసుకోవడం ఖాయమని ఆర్టీసీ ఉద్యోగుల్లో గుసగుసలు.

## శ్రీ వేంకటాచల దివ్య క్షేత్రాన్ని దర్శించుకున్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



సదాశివపేట, ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక)

సదాశివపేటకు అతి సమీపంలో స్వయంబుగా వెలసిన శ్రీ వేంకటాచల దివ్య క్షేత్రంను సందర్శించి ఆలయ ప్రధాన అర్చకులు అఖిలేష్ పాండే ఆధ్వర్యంలో పులిమామిడి మమత పద్మావతిసమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అర్చకులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించారు. తదుపరి వారి అత్తగారైన క్రీ. శే. పులిమామిడి బాగమ్మ పేరు మీద శాశ్వత అన్నదాన కార్యక్రమానికి విరాళంగా 25,116 రూపాయలను ఆలయకమిటీ వారికి రాయించడం జరిగింది. ఆలయ కమిటీ వారు పులిమామిడి మమతను శ్రీ వారి శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి పండల జగదీశ్వర్ పంతులు మాతృమూర్తి క్రీ.శే.అనంతమ్మ పేరున నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి తాటికొండ నాగనాథ్, క్యాషియర్ షోలాపురం రాజు, కౌన్సిలర్ ఎర్రోళ్ల విశాలి, సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు నాగారం పెంటయ్య, చీకుర్తి అంబయ్య, మల్లిఖార్జున్ సుధాకర్, గోపాల్, శమంత, సుగుణ, అఖిల్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్లోబల్ అభ్యాస్ స్కూల్ లో ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన వేడుకలు

లక్ష్మణ్ చందా రిపోర్టర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28




లక్ష్మణ్ చందా మండలంలోని రాచాపూర్ గ్రామంలో గల గ్లోబల్ అభ్యాస్ స్కూల్లో జాతీయ విజ్ఞాన శాస్త్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్ధులు తయారు చేసినటువంటి ప్రయోగాలను ప్రదర్శించారు. ఇటు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చిన్ననాటి నుంచి విజ్ఞాన శాస్త్రం పట్ల ఎక్కువ ఆసక్తి కలిగి ఉంటారని పాఠశాల ప్రిన్సిపల్ సాయన్న తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొనడం.


## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఘనంగా వీడ్కోలు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఫిబ్రవరి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు జిల్లాలోని ఉద్యోగులు,ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. పూలమాలలు శాలువాలు వివిధ జ్ఞాపకాలతో కలెక్టర్ గారితో పనిచేసిన కాలాన్ని గుర్తుకు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ విద్య వైద్యంలో జిల్లాలో సమూల మార్పులు తీసుకొచ్చారని పలువురు జిల్లా అధికారులు పునరుద్ఘాటించారు. విద్య వైద్యం ప్రధానోజెండాగా కలెక్టర్ రాహుల్ రాజ్ రెండు సంవత్సరాల కాలం బిజీ బిజీగా గడిచిపోయిందని పలువురు తెలిపారు. ప్రజలకు ఉద్యోగులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ మార్గదర్శకులుగా ఏ చిన్న సమస్యనైనా అలవోకగా పరిష్కరించి పలువురి మన్ననలు పొందాడని జిల్లా అధికారులు అన్నారు. పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలతో తనకు విడదీయరాని బంధం ఏర్పడిందని, ఇక్కడి నుండి వెళ్లడం బాధాకరమైన హృదయంతో వెళ్తున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ ను, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో పూలు చల్లుతూ కలెక్టర్ కార్యాలయం నుంచి మెయిన్ గేటు వరకు తీసుకెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఉద్యోగులు, జిల్లా అధికార యంత్రాంగం అంతా పాల్గొన్నారు.ద

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వీణవంక ప్రతినిధి,ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక ).

వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో 12 గ్రామాలకు గాను 26 మంది లబ్ధిదారులకు 9 లక్షల 52 వెయ్యిలు 500 రూపాయల చెక్కులు రావడం జరిగింది.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,సర్పంచ్ లు అప్పల తిరుమల -శంకర్,కల కొండ సరోజన-మధుకర్ రెడ్డి,అందె శ్రీమతి -కుమార్, మాజీ సర్పంచ్ లు పంజాల సతీష్, పానుగంటి మధుకర్, మ్యాక వీరయ్య, ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, కామిడి శ్రీపతి రెడ్డి, సునీల్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్,చేపూరి రాజు,అలె మధుసూదన్, గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్,తోకల సంపత్ రెడ్డి,అవాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పక్షిని కాపాడిన రైతు....

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక ).



జాతీయ పక్షి నెమలి పంట పొలాలకు రావడం చూసిన వీణవంక మండలం హిమ్మత్ నగర్ పోతిరెడ్డిపల్లి శివారులో గల బొంగోని శంకర్ నారాయణ ల వ్యవసాయ భూమిలోకి రావడంతో హిమ్మత్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ మ్యాక శ్రీనివాస్ కు తెలియజేయడంతో వెంటనే ఫారెస్ట్ అధికారులకు తెలపడంతో స్పందించిన ఫారెస్ట్ ఆఫీసర్ బుర్రలత హిమ్మత్ నగర్ కు చేరుకొని జాతీయ పక్షిని తీసుక వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క సమాచారం అందించిన రైతును ఫారెస్ట్ అధికారులు ప్రజలు అభినందించారు.అనంతరం ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ.. దేశంలో జంతువుల అంతరించిపోతున్న కాలంలో ఇలాంటి పక్షులను కాపాడడం చాలా సంతోషకరమని రాబోయే వేసవికాలంలో ప్రతి ఒక్కరు విధిగా పక్షుల కొరకు తగిన ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ ఆర్డీవో రమాదేవి




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఫిబ్రవరి

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెదక్‌లో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు.నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆర్ డి ఓ స్పష్టం చేశారు.

## రైకోడ్ ఎం పి ఎస్ జాతీయ విజ్ఞాన దినోత్సవం 2026 ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలం ఎంపీఎస్ పాఠశాలలో ఈరోజు జాతీయ విజ్ఞాన దినోత్సవం 2026 ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి టి. మా అన్నయ్య గారు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సవ పరిచారు. రైకోడ్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం 256 ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తీయమని గారు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సవ పరిచారు అలాగే ఎం పి ఎస్ రాయికోడ్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం బి. శ్రీనివాస్, జడ్.పి.హెచ్.ఎస్ రైకోడ్ ఉపాధ్యాయులు సయ్యద్ అలీ గారు, ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల శాస్త్రీయ ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా ఎంతో వైభవంగా కొనసాగింది. విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనలు సైన్స్ మోడల్స్ ప్రాజెక్టులు, ప్రయోగాలు ప్రదర్సంచి తమ ప్రతిభను చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి వినియోగం, నీటి రక్షణ, స్మార్ట్ వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన మోడల్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు శాస్త్రవేత్తల వేషాధారణలో పాల్గొని శాస్త్రవేత్తల జీవితం, ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించడం విశేషం. ఈ సందర్భంగా టి.మానేయ గారు మాట్లాడుతూ, విజ్ఞానం సమాజ అభివృద్ధికి మూల స్తంభామని విద్యార్థులు ప్రశ్నించడం, పరిశీలించడం, ప్రయోగించడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతం విద్యార్థులు కూడా శాస్త్ర సాంకేతిక రంగంలో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. బి. శ్రీనివాస్ గారు పాఠశాలలో విజ్ఞాన వాతావరణం సృష్టించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. సయ్యద్ అలీ విద్యార్థులకు సులభమైన ప్రయోగాల ద్వారా విజ్ఞానాన్ని ఆసక్తికరంగా నేర్చుకునే మార్గాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం 2026 సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పాదం పెంపొందించడంలో కీలకపాత్ర పోషించిందని పాఠశాల వర్గాలు తెలియజేశాయి. ఈ విధంగా ఎంపీపీ ఎస్ రైకోడ్ లో నిర్వహించిన విజ్ఞాన దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## అతివేగమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం





- పరేడ్ లో భాగంగా రోడ్డు భద్రతపై సూచనలు చేసిన
- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఫిబ్రవరి

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు పరేడ్‌కు హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి, అధికారులు మరియు సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం (ఫిజికల్ ఫిట్‌నెస్) ఎంతో అవసరమని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పోలీస్ సిబ్బందిని అదనపు ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. Arrive Alive 2026 రెండవ విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి, నిర్ణీత వేగ పరిమితుల్లో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. అతి వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో యువత శాతం అధికంగా ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు.యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సిబ్బంది ఇంటి నుండి విధులకు బయలుదేరి క్షేమంగా తిరిగి ఇంటికి చేరే వరకు వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తారని గుర్తుచేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడిపి, తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. చివరగా సిబ్బందితో కలసి ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగా నాయక్, సీఐలు శ్రీ జార్జ్, శ్రీ మహేష్, కృష్ణమూర్తి, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా జగిత్యాలను తీర్చిదిద్దాలి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28



ప్లాస్టిక్ రహిత పట్టణంగా జగిత్యాలను తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి అధ్యక్షతన ఫిబ్రవరి నెల కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్త మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రతిపాదనలు పంపాలని, మున్సిపాలిటీకి సకాలంలో పన్నులు చెల్లించాలని,చెత్తను తడి పొడిగా వేరు చేసి కార్మికులకు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్ స్పందన,వార్డ్ కౌన్సిలర్లు,మున్సిపల్ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ పై అక్రమ కేసులు దారుణం





- కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్
- హైకోర్టు స్టే ఇచ్చిన ఉద్దేశపూర్వకంగా మరో కొత్త కేసులో అరెస్ట్ చేయడం దుర్మార్గం
- రోజుకో కేసుతో బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న రేవంత్ సర్కార్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఫిబ్రవరి

మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వరుసగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రాజకీయంగా ఎదుర్కోలేక.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల సమయం నుంచి మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ నాయకులు కక్షకట్టారని, ఇప్పటికే ఆయనపై నాలుగు తప్పుడు కేసులు పెట్టారని ఆ కేసుల్లో ఆయనకు హైకోర్టు స్టే ఇచ్చినా ఎలాగైనా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో వెంటనే మరో కొత్త అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనం.అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు మారాలని మల్లికార్జున్ గౌడ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

# పసి పాపను చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- ఉమ్మడి మండలాల రజక సంఘం అధ్యక్షులు పెంటయ్య డిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక పీబ్రవరి 28.



కోటగిరి మండల కేంద్రంలోని ఉమ్మడి మండల అధ్యక్షుడు ప్యాట్ల పెంటయ్య వివిధ గ్రామాల అధ్యక్షులు కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రాన్ని అందజేశారు. కుమ్మెర గ్రామం మల్లన్న జాతరలో బీసీ కులామైన రజక జాతికి చెందిన గణేష్ మౌనిల దంపతులకు జన్మనిచ్చిన రెండు నెలల పసిపాపను కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలంటూ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తెలంగాణ కోసం పోరాటం చేసి తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించి తెలంగాణను తెచ్చి పెట్టిన వీర వనిత వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ విగ్రహానికి వారి బాధను విన్నపించుకుంటూ అంబేద్కర్ బస్టాండ్ చౌరస్తాలోని ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్యాట్ల పెంటయ్య, మాట్లాడుతూ.. కుమ్మెర గ్రామం మల్లన్న జాతరలో బీసీ రజక కుటుంబానికి చెందిన గణేష్ మౌనికల రెండు నెలల పసికందును అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే దుర్మార్గుడు వారి అనుచరులు కలసి పసికందు చంపడం చాలా బాధాకరమన్నారు అలాంటి వ్యక్తిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అక్కడి పోలీసులు నేటి వరకు శిక్షించకపోవడం సిగ్గుచేటని ఏద్దేవా చేశారు. ఇకనైనా పోలీసులు పాపను చంపిన దుండగులను గాలించి అరెస్టు చేసి రిమాండ్కు తరలించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల జిల్లాలోని రాస్తారోకోలు ధర్నాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించి కుటుంబానికి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల గౌరవ ఉపాధ్యక్షులు సంగం రమేష్ రుద్రడం శ్రీను,ఉమ్మడి మండలాల రజక సంఘం నాయకులు,ఎత్తోండ నారాయణ, దోమలేడికి రమేష్,సుంకిని రాజారాం,యదు,సుధాకర్ మేత్రి సత్య నారాయణ గజేందర్ కోట్ల పెంటయ్య, ప్యాట్ల బాలయ్య, నాగరాజు రవి రాజు రాము తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2026





- అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో,ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు (ప్రమాణ-2026) శనివారం నిర్వహించిన ఈడీఎం-డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ రెండు రోజుల వేడుకకు విద్యార్థులు, ఇతరుల నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది. గీతం హైదరాబాదు ప్రాంగణాన్ని సాంకేతిక, సృజనాత్మక, సాంస్కృతిక వ్యక్తీకరణ యొక్క శక్తివంతమైన సంగమంగా మార్చింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ-2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ప్రసిద్ధ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ కూడా విద్యార్థులను తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ప్రేరేపిస్తూ ఉత్సాహభరిత, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. గ్రాండ్ ఆటో ఎక్స్ పోతో ఆరంభమైన ప్రమాణ-2026, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలకు నెలవుగా మారింది. సాంస్కృతిక సాయంత్రాలలో ది డెక్కన్ ప్రాజెక్ట్, హెడ్ లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత నేపథ్య గాయని గీతా మాధుని తన శ్రావ్యమైన గాత్రవిన్యాసంతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. తరువాత హై-ఎనర్జీ డీజే యువతతో చిందులేయించింది. ఇక ముగింపు వేడుక మరింత శోభాయమానంగా మారి విద్యార్థుల కేరింతలతో మార్మోగిపోయింది. కాశ్యప్ ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్ ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యం, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక యుద్ధాలతో ఉన్నత స్థాయి పోటీలు విద్యార్థులకు వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసాధారణమైన వేదికను అందించింది. హైదరాబాదు చుట్టుపక్కల కళాశాలల నుంచి విద్యార్థులను ప్రమాణ-2026 ఆకర్షించి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ, సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం ఖచ్చితమైన ప్రణాళిక, తిరుగులేని మద్దతు ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి దోహదపడింది. ప్రమాణ-2026 తో, గీతం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించడమే గాక, సృజనాత్మకత, శ్రేష్ఠతకు కేంద్రంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

# అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే & స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)28/02/26



ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే & స్వపరిపాలన దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు.ఈ వేడుకలను ప్రిన్సిపాల్ యు.మహేందర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలను పోషించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. అనంతరం ,సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన పరికరాలను ప్రిన్సిపల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పరీక్షలు

- ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఫిబ్రవరి



ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఇంగ్లీష్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 4869 గాను 4799 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 540 గాను 525 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో నాలుగవ రోజు హాజరు శాతం 98.42 %గా నమోదైంది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఊర్కొండపేటలో ఘనంగా జాతీయ సైన్స్ వేడుకలు



ఊర్కొండ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ వేడుకలు నిర్వహించారు. శనివారం రోజు విద్యార్థులు వివిధ వేషధారణలతో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్లాస్టిక్ కవర్ల ద్వారా జరిగే నష్టాన్ని అద్భుతంగా వివరించారు. అలాగే ఆస్ట్రోనాట్ వేషధారణతో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా చేశారు.ప్రజల బలహీనతలను ఆసరాగా తీసుకొని సోది చెప్పేవారు ఎలా మోసం చేస్తారో వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీం మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్

- శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా అమలు
- మార్చ్ 01 నుండి 31వ తేదీ వరకు
- జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28



మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా మార్చ్ 01 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కల్ప గురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్ ఉద్యోగ విరమణ కార్యక్రమం

సంగారెడ్డి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి మండలం కల్పగురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ సభ శనివారం పాఠశాలలో జరిగింది. 30 సంవత్సరాలుగా విద్యార్థులను తీర్చిదిద్దారని ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ విద్యాసాగర్ మాట్లాడారు. ఎంతోమంది విద్యార్థులను దిద్దిన ఘనత మధుసూదనకు దక్కుతుందని కొనియాడారు. విద్యార్థులే అభ్యున్నతి గేయంగా ఆయన చేసిన సేవలు మండల విద్యారంగంలో సిరా స్మరణీయంగా నిలిచిపోతాయి పాఠశాలల ప్రభుత్వ అభివృద్ధికి సేవ కాలమంతా 30 సంవత్సరాలు గడిపిన ఆయన అందరి మెరుగు కృషి కోసం సమగ్ర శిక్షణ కార్యక్రమాలు సమర్థవంతమైన పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడు డారు అని ఆయన తెలిపారు. జీవితంలో చివరి రోజు అయినా కూడా ఈ రోజు అంకితభావంతో కర్తవ్యాన్ని పాఠశాలను ప్రత్యేకంగా సందర్శించి పర్యవేక్షణ నిర్వహించడం ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయు నీ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగినది.

# రబింద్ర పాఠశాలలో సైన్స్ దినోత్సవం



**ముధోల్:28ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)**

నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రబింద్ర పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తిని పెంపొందించేందుకు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ కు సంబంధించి వివిధ ప్రాజెక్టువర్క్ లను ప్రదర్శించారు. సైన్స్ దినోత్సవానికి స్పెక్ట్రోపీ అని పేరు పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి రమణారెడ్డి, ఎస్సై బిట్ల పెర్సిస్, విశ్రాంత పీజీ ప్రధానోపాధ్యాయులు మాణిక్ రావు, హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ధర్మపురి వీరభద్ర హాజరై విద్యార్థులు 400 ప్రదర్శన నమూనాలను తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ , చైర్మన్ పోతన్న యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో కన్నతల్లిని చంపిన కొడుకు.

**కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28.**




కోటగిరి మండల కేంద్రంలోని మానాజీ తండ్రి శంకర్ వయస్సు (45), పద్మశాలి కులానికి చెందిన వ్యక్తి మద్యానికి బానిసై కన్నతల్లి భూమవ్వకు శుక్రవారం రాత్రి 9:30 గంటలకు ఖాళీ కల్లు సీసాలతో రోకలి కర్రతో తలపై కొట్టగా, కుటుంబంలో ఎవరు లేని సమయంలో దీపం నూనెను తలపై పోసి ఇప్పంటించగా కాళ్లు మోకాళ్లు కాలిపోయి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.

# మానవత్వం చాటుకున్న యువరైతు

**- సకాలంలో రక్తదానం చేసి ప్రాణం కాపాడిన వైనం**

**తెలంగాణ పత్రిక భీమారం ఫిబ్రవరి 28**




మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన రాజాంకు శస్త్ర చికిత్స సమయం లో 2 యూనిట్ల రక్తం అవసరమని వైద్యులు సూచించగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సంప్రదించారు. బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు ముందుకొచ్చిన రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన మెక్కొండ రాంరెడ్డి, యువరైతు రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు. సమయానికి రక్తం అందడంతో రాజం ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన మెక్కొండ రాంరెడ్డి, ని బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ మరియు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# ప్రతి ఫిర్యాదు ఆన్లైన్లో నమోదు చేయాలి పరితోష్ పంకాజ్

**సంగారెడ్డి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**



సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ లో జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ మాట్లాడు తూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసి , బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, ముఖ్యంగా సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అమరంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఊర్లో కొట్లాటలు మరియు ఇలాంటి అప్పుడు జరిగినప్పుడు కూడా అవగాహన కల్పించేందుకు సూచించారు. క్రైమ్ రివ్యూ మీటింగ్ లో పెద్ద ఎత్తున జరుగుతున్నటువంటి క్రైమ్ వచ్చే న్యూస్లను నమోదు చేసుకొని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యత కాబట్టి సైబర్ మోసాలు మరియు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అందరూ కలిసి ఉంటేనే క్రయింగ్ పట్టుకునే శక్తి పోలీసు ఉంటుందని తప్పనిసరిగా ఫిర్యాదు చేసిన వారికి భరోసా కల్పించేలా ఆన్లైన్లో నమోదు చేసి చెయ్యి వారు కేసులో దర్యాప్తులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# నేషనల్ సైన్స్ డే మరియు స్వయం పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)28/02/26**



గట్టు మండలం చాగదోన జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో నేషనల్ సైన్స్ డే మరియు స్వయం పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గట్టు మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ జె. వీరేష్ స్వామి మరియు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్ గారితో కలిసి కంప్యూటర్ ల్యాబ్ ను సైన్స్ ల్యాబ్ గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు, పరిశోధనా అవసరమన్నారు పిల్లల సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఈ యొక్క సైన్స్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామమని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించుటకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

**మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ మాట్లాడుతూ**

శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి పునాది అని, విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. స్వయం పాలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు జిల్లా అధికారులు మండలాధికారులు ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు ఎంతో ఆకట్టుకున్నాయన్నారు పిల్లలు కష్టపడి చదివి ఈ పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలన్నారు అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మాజీ సర్పంచ్ శంకరన్న ఉప సర్పంచ్ రంగన్న మిట్టదొడ్డి లక్ష్మారెడ్డి వార్డు మెంబర్లు తిరుమల గౌడ్ విజయ్ నాగన్న ఎండి బదేసబ్ వీరన్న ముచ్చోని పల్లి సర్పంచ్ వీరాంజనేయులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు...

# ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో శనివారం రోజున జాతీయ విజ్ఞాన దినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి అధ్యక్షతన, ఫిజికల్ సైన్స్,లైఫ్ సైన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ వల్ల ఈరోజు మనం సైన్స్ డే ని నిర్వహించుకుంటున్నాం. అతని యొక్క జీవితం సైన్స్ పట్ల ఉత్సాహం కలిగి ఉండి,నూతన ఆవిష్కరణ కర్తలుగా మారి, శాస్త్రీయ పరిశోధన వైపు అడుగులు వేస్తూ శాస్త్రీయ రంగానికి ఉపయోగపడాలని, 2026వ సంవత్సరము నేపథ్యంలో కేటలైజింగ్ వికసిత్ భారత్‌లో భాగంగా " ఉమెన్ ఇన్ సైన్స్ " ద్వారా స్త్రీల యొక్క సేవ ఉండాలని, సైన్స్ పై అభిలాషను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సైన్స్ డే పురస్కరించ ుకొని విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్,పోస్టర్, రంగోలి, పి.పి. టి.లను ప్రిన్సిపాల్ చూసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. పి.ఓ. పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.శ్రావణ్ కుమార్,స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. ఆది విష్ణు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి.వాణి, డాక్టర్. కె.వి.బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్ సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం, రవీందర్, దీపికా, భార్గవి, శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో అభివృద్ధి జోరు

**- పలు పనులకు శంకుస్థాపనలు, చెక్కుల పంపిణీ**

**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక.**



అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శనివారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన పలు గ్రామాల్లో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్య, మహిళా సాధికారత, వ్యవసాయం, మత్స్య రంగాలకు సంబంధించిన పలు పనులకు శంకుస్థాపనలు చేసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పాతగం గారం గ్రామంలో డ్వాక్రా మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు ప్రైమరీ స్కూల్ కొత్త భవన నిర్మాణానికి పునాది వేశారు. జగన్నాధపురం రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. మూకమామిడి గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చౌటిగూడెంలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు టీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల పెంపకం యూనిట్‌ను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. పొగళ్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. తిమ్మంపేటలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనం నిర్మాణానికి, ములకలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద చెక్కుల పంపిణీతో పాటు పౌల్ట్రీ షెడ్‌ను ప్రారంభించారు. మాదారం పంచాయతీలో మంగపేట టీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల కు ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి స్వయం సహాయక సంఘాల మహిళల కమ్యూనిటీ భవనానికి పునాది వేశారు. సత్యంపేటలో ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి, రామాంజనేయపురంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, మండల అధికారులు, బత్తుల అంజి, కారం సుధీర్, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

**- తాలూక అధ్యక్షులు రోళ్ళ రమేష్**

**ముధోల్:28ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)**



మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలని తాలూకా మున్నూరు కాపు అధ్యక్షులు రోళ్ళ రమేష్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని జిఎం గార్డెన్ లో ఇటీవలే నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ సర్పంచ్లు, భైంసా, నిర్మల్, కొండల్ వాడి(మహారాష్ట్ర) మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లకు సన్మాన సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజకీయాల్లో మున్నూరు కాపులు మరింత ముందడుగు వేయాలన్నారు. కాపుల్లో ఎన్ని విభేదాలున్నా పక్కన పెట్టి ఐక్యతతో ముందుకు వచ్చి కలిసి పనిచేసు కోవాలని కోరారు. రానున్న రోజుల్లో ముఖ్య పదవుల ను మున్నూరు కాపులు కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు కుల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. దీంతోపాటు బాసరలో మున్నూరు కాపు సంఘ భవనానికి నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. అనంతరం నిర్మల్, భైంసా,కొండల్ వాడి మున్సిపల్ చైర్మన్ లు అప్పల గణేష్ చక్రవర్తి, తుమోల్ల దత్తు, కోట్ల గజానంద్, నిజామాబాద్ కార్పొరేటర్ బొబ్బిలి వేణు, కౌన్సిలర్లు దిలీప్ చింతపండు మహేష్ నిమ్మ ప్రవీణ్,రాజు, నియోజకవర్గ మున్నూరు కాపు నూతన సర్పంచ్ లను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్నూరు కాపు కార్యదర్శి గాలి రవి, కోశాధికారి సిద్ధం, వివేకానంద, సలహాదారులు పిప్పెర కృష్ణ,నాల నర్సయ్య,ముధోల్ మున్నా రు కాపు అధ్యక్షులు భాస్కరోళ్ల లవన్, మండల అధ్యక్షులు గడ్డం సుభాష్ తో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన మహోత్సవం

**– టి. సావిత్రి ప్రధానోపాధ్యాయురాలికి, మండల విద్యాధికారి జింజిరాల రవికుమార్ ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ. సావిత్రి పదవి విరమణ సన్మాన సభ నేడు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈసాల లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, మండల విద్యాశాఖ అధికారి జింజిరాల రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము అప్డేట్ చేసుకోవాలని, తప్పనిసరిగా ప్రభుత్వ సూచనల మేరకు ప్రజల ఆకాంక్షల మేరకు వృత్తిని నిబద్ధతతో పనిచేయాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని, సమయపాలన పాటించి విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి వృత్తి పట్ల అంకిత భావాన్ని, సామాజిక సేవ స్ఫూర్తిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు రవిచంద్ర, రమేష్, దూప్ సింగ్, ఆదినారాయణ, మల్లయ్య పిఎస్ హెచ్ఎం లు నమ్మల్వార్, విజయ, నిర్మల, రాజు. ఉపాధ్యాయులు షాహిద్ అలీ, బిక్షపతి, యాకయ్య, కుమార్, జ్యోతి మంజుల సఫియా బేగం, రమాదేవి, రాణి జ్యోతి, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మెదక్ జిల్లా పోలీస్ యంత్రాంగం కీలు బొమ్మగా మారింది

**– రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు.**
**– భర్తను రిమాండ్ తరలిస్తుంటే భార్య పై అసభ్యకరంగా ప్రవర్తించిన మెదక్ పట్టణ సిఐ పై జ్యూడిషయల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కు ఫిర్యాదు చేసాం.**
**– మాజీ మున్సిపల్ మల్లిఖార్జున్ గౌడ్ అరెస్ట్ అప్రజాస్వామికం.**
**– మాజీ డిప్యూటీ స్పీకర్,యం. పద్మదేవేందర్ రెడ్డి.**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఫిబ్రవరి




కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడితే భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరికి న్యాయస్థానంలో న్యాయమే గెలిచింది అని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పైపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉందని రాజకీయంగా ఎదుర్కోలేకనే పోలీసులను అడ్డము పెట్టుకొని ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. మల్లికార్జున గౌడ్ ని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటివి కక్ష సాధింపు చర్యలకు పూనుకొని ఎన్నో కొత్త కేసులు పెట్టి శనివారం ఉదయం వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ళ అమ్మను, భార్యను పిల్లలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి మల్లికార్జున గౌడ్ ను అక్రమంగా అరెస్టు చేసి మెదక్ రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడంపై పోలీసులపై మండిపడ్డారు. హైదరాబాదులో రేవంత్ రెడ్డి మెదక్లో ఎమ్మెల్యే అదే మాటలు కక్ష సాధింపు కేసులు పెడుతున్నారని, ఎక్కడ న్యాయం ఎక్కడ పోలీస్ వాళ్ళకు చట్టం కాదని కేసులు పెడుతున్నారు. ఎస్సీ ఎస్టీలపై కూడా ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టడం విడ్డూరంగా ఉంది అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేశారు ఆయన ఒక కేసు పెట్టలేరు పోలీసులు, సైలెంట్ పీరియడ్లో ప్రచారం చేశారు, డబ్బులు పంచిన పట్టించుకోని పోలీసులు. అదే అధికార పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరిని చూపించిన కేసులు పెట్టి అరెస్టు చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరిగా న్యాయస్థానంలో న్యాయమే గెలిచింది హైకోర్టు స్టే ఇచ్చి వేలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసులకు కంప్లైంట్ చేసిన సాక్ష్యాలు చూపించిన కేసులు బుక్ చేయడం లేదని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ ఎమ్మెల్యే నాయకులు కేసులు పెడుతున్నారు, ప్రతిసారి న్యాయం కోసం న్యాయస్థానం వెళ్తున్నాము అక్కడ గెలుస్తున్నామని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ కార్యకర్తలు కంటే ఎక్కువగా పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ అంటే కాంగ్రెస్ పార్టీ స్టేషన్గా మారిందన్నారు.అభం శుభం తెలియని మా పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తే మేమే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే ఎఫ్ ఐ ఆర్ చేయడం లేదన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోమెదక్ పట్టణంలోఎన్నికల కోడ్ ఉల్లంఘణ జరిగిందన్నారు. అయినప్పటికీ వారి పైన పోలీసులు కేసులు పెట్టడం లేదు అన్నారు.పోలీస్ స్టేషన్ లు అంటే కాంగ్రెస్ పార్టీ కార్యాలయలుగా మారాయని ఆరోపించారు. అనంతరం న్యాయవాది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... పోలీసు వాళ్ళు కాంగ్రెస్ నాయకుల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. తెల్లవారుజామున మల్లికార్జున్ గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి చేసి ఎక్కడి తీసుకెళ్తున్నారో కూడా చెప్పకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చెప్పిన వారి పైన పోలీసులు కేసులు పెడుతూ ఇష్టరితిగా ప్రవర్తించడం దారుణం అన్నారు. హై కోర్ట్ స్టే ఇచ్చిన వ్యక్తలను అరెస్ట్ చేయరాదు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఉన్నప్పటికీ,పోలీసులు అత్యుత్సాహం చూయించి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే చెప్పనా మాటలు విని మల్లికార్జున్ గౌడ్ ను అరెస్ట్ చేశారు. దానికి తగిన మూల్యం భవిష్యత్తు లో పోలీసులు చెలించక తప్పదాని హెచ్చరించారు.రాజకీయ ఒత్తిడిలకు లోనైచట్టాన్ని అతిక్రమించి కేసులు పెడితే పోలీసుల బాధ్యులవుతారని అన్నారు. ఈ విషయంలో హెచ్ఆర్సీకి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు న్యాయస్థానానికి వెళ్తామన్నారు.అనంతరం మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుంచి నేటి వరకు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే కుట్రపన్ని అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ పట్టణ సిబ్బంది పట్టణ సీఐ తన సిబ్బందితో వచ్చి ఎక్కడికి తీసుకెళ్తున్నారు చెప్పకుండా తన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తూ అరెస్ట్ చేశారాని తెలిపారు.అక్రమ కేసులు పెట్టిన వారిని న్యాయస్థానానికి ఈడుస్తామన్నారు. మల్లిఖార్జున్ గౌడ్ పై నమెదు అయిన కేసును సీనియర్ న్యాయవాధులు మాదవరెడ్డి దేవేందర్ రెడ్డి, జీవన్ రావు, మాయా వెంకటేశం, ప్రశాంత్, చిరంజీవి,సుధాకర్, ఇప్ప సాయి కుమార్, మల్లూరి రాకేశ్ లు మల్లిఖార్జున్ గౌడ్ తరుపున న్యాయస్థానంకు వాదనలు వినిపించడం జరిగింది.అనంతరం మల్లిఖార్జున్ గౌడ్ కు బెయిల్ మంజూరు చేశారు.ఈ సందర్భంగా మెదక్ పట్టణ,మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోర్టు వద్దకు చేరుకొని మల్లికార్జున్ గౌడ్ కు మద్దతుగా నిలిచారు. మల్లికార్జున్ గౌడ్ బెయిల్ మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు.

# పరిశోధనలో మహిళలు ముందుండాలి సాధికారత దిశగా అడుగులు వేయాలి

**– డా.వై. కళ్యాణలక్ష్మి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక




విన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్లో జాతీయ ఙ్ఞిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అధ్యాపకులు డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్ లు కార్యక్రమాన్ని సమన్వయం చేయగా ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ .సత్యనారాయణ సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర సహ ఆచార్యులు డా.వై .కల్యాణ లక్ష్మి, ధ్వన్యనుకరణ కళాకారులు శివ బావరి హాజరయ్యారు. ఇంఛార్జ్ ప్రిన్సిపా ల్ సిహెచ్ .సత్యనారాయణ మాట్లాడుతూ అంధ విశ్వాసాలు వదలి ఙ్ఞిన వీధుల వైపు ప్రయాణించాలని కోరారు. ఙ్ఞిన శాస్త్ర స్వభావాన్ని విడమరచి బోధించారు. విస్తరణలో మహిళలు అనే అంశంపై డా.కళ్యాణలక్ష్మి ప్రసంగించారు. ఈ రంగంలో మహిళల పురోగతిని కాంక్షించారు. పరిశోధన, సాధికారత వైపు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంకి పలువురు ప్రముఖులు హాజరైతే ఎలా మాట్లాడేవారు తెలుపుతూ వారి గొంతుకలను అనుసరిస్తూ ప్రముఖ ధ్వన్యనుకరణ కళాకారులు శివ బావరి ప్రదర్శన చేశారు.ఈవారంలో జరిగిన క్విజ్, పోస్టర్ ప్రదర్శన, మోడల్ ప్రదర్శనలలో విజేతలకు భౌతిక శాస్త్ర విభాగం తరపున నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో ఙ్ఞిన శాస్త్ర విభాగాల మహిళా అధ్యాపకులు విద్యవిషయక సమన్వయకర్త కె.గీత, డా.యమునా రాణి , స్రవంతి, అనురాధలను సన్మానించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్, డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు, అనూష తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు గాత్రిని, నందకిషోర్ లు పాటలతో అలరించారు.

## ఘనంగా సైన్స్ వేడుకలు పాల్గొన్న ఎంఈఓ అబ్దుల్ రహీం



ఊర్కొండ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో సి.వి రామన్ జయంతి సందర్భంగా సైన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దాదాపు 100 అమరికలతో అద్భుతంగా ఆకట్టుకున్నారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించారు దానిలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ఛైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థులను అభినందించారు. అలాగే మండల విద్యాధికారి అబ్దుల్ రహీం పాల్గొని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఊర్కొండ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు కలిగి ఉండాలని సూచించారు.బాల శాస్త్రవేత్తలుగా గొప్పగా ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బాల్ రాజు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో ఊర్కొండ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ,రెయిన్ బో పాఠశాల ప్రిన్సిపాల్ నస్రీన్, పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ ,వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ వికాసంలో గల్ఫ్ వాసుల చేయూత




కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన సొంత ఊరిపై మమకారాన్ని చాటుకున్నారు కలికోట గ్రామ దుబాయ్ సంఘం సభ్యులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో ఆ సంఘం తరఫున ఒక డెత్ ఫ్రీజర్ ను గ్రామ పంచాయతీకి విరాళంగా అందజేశారు సంఘం అధ్యక్షులు కాటిపల్లి గంగారెడ్డి, కలిసి సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ మధు కార్యదర్శి దీనిని అప్పగించారు ఈ కార్యక్రమంలో దుబాయ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు పోటీలు



సంగారెడ్డి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజయ, అనక్ ఆర్ధర్, వినోద్ కుమార్ గౌడ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అక్షర లో జాతీయ విజ్ఞాన దినోత్సవం

ముధోల్:28ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)




ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞాన పరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయి కుమార్,అకాడమిక్ ఇంచార్జ్ మధు షిండే, ఉపాధ్యాయులు మహేందర్, సంతోష్, మహేందర్, ఉపాధ్యాయునిలు స్రవంతి, శివచరణ, ఫర్హాద్ బేగం, వినీల, పూజ, మమత, అస్మ, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్లో భరత్ నగర్లో సాగర్ గ్రామర్ హైస్కూల్ ఏర్పాటు చేసిన సైన్స్‌లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం జరిగిన సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారిని ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు, విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ బాట్కిర్ ధన్సాగర్ స్వప్న ప్రభాకర్ రెడ్డి, శివరాత్రి యాదగిరి, డానియల్ నాగరాజు విజయేందర్ రెడ్డి, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## మంత్రి కీ ధన్యవాదములు తెలిపిన ఇబ్రహీంపూర్ గ్రామ ప్రజలు



చేగుంట ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక )

చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ నా మా రూట్‌లొ బస్సులు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది లొ వుంది అనగా దుబ్బాక నుశీచి చేగుంట తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు ఇంచార్జి వివేక్ వెంకటస్వామి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలోఇబ్రహీంపూర్ గ్రామ సర్పంచ్ జ్యోతి రాంరెడ్డి ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్ వార్డ్ మెంబెర్స్ .మఠం నాగరాజ్.ఎగ్గడి నవీన్. బెస్త నవీన్. కే రాంరెడ్డి. దొరగొల పోచయ్య మఠం శ్రీశైలం సాకలి కుమారు నీల స్వామి గుర్రాల రాములు కుర్మా కుమార్ మోథమైన స్వామి చెరుకూరి మల్లేష్ మైసన్న గారి రవి నీల ప్రవీణ్ ఎక్కడి నర్సింలు నాగరాజు మహేష్ ప్రభాకర్ సాయి రాములు భాను చంద్రం నవీన్ డ్రైవరు కండక్టర్ పాల్గొన్నారు మంత్రి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపి పి ఎస్ నెహ్రూనగర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూనగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ మరియు ఉపాధ్యాయులు సర్ సివి రామన్ గొప్పతనాన్ని, రామన్ ఎఫెక్ట్ గురించి వివరించడం జరిగింది.తర్వాత విద్యార్థులు తయారు చేసిన 40 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించి, వాటి గురించి ఎంతో ఉత్సాహంగా వివరించడం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.నందిని, రజిత, లావణ్య, వేదప్రకాష్ జోషి, చందన మరియు కరుణ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు పూర్తి

ముధోల్: 28 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)





మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు మొదటి దశ శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. శనివారం మండల కేంద్రమైన ముధోల్‌లోని రైతు వేదికలో గత ఐదు రోజుల నుండి శిక్షణ పొందుతున్న ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులకు ఎంపీఓ చంద్ర శేఖర్, పంచాయితీ కార్యదర్శులు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

## రజకుల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కి వినతి పత్రం

- రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి28(తెలంగాణ పత్రిక )



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామానికి చెందిన మన రజకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం కరీంనగర్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రచకొండ నరేష్ సమర్పించడం జరిగింది. వాళ్ల పై చట్టమైన చర్యలు తీసుకోవాలని వెంటనే ప్రభుత్వం పరంగా కోటి రూపాయల ఎస్గ్రేషియా ప్రకటించాలని గణేష్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరడం జరిగింది.నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డీజీపీ ని దేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ కొల్లూరు మల్లేష్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్ డ్రై క్లీనింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బూత్కూరి శివకృష్ణ ,రజక సంఘం జిల్లా నాయకులు ,రాచకొండ కొమురయ్య,పూసల శ్రీకాంత్ కొల్లూరి కుమార్ ఉప్పర పల్లి శ్రీనివాస్, తోర్తి శ్రీనివాస్ ,రాచకొండ ఉమేష్, జంగాలపల్లి శంకర్,రాచకొండ కిట్టు యూత్ నాయకులు, ఎడవల్లి అనిల్ సోషల్ మీడియా కన్వీనర్ గంగిపల్లి విష్ణు, రజక యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్రావును అభినందించిన ముఖ్యమంత్రి

- కరీంనగర్ ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటే ఉండాలని సూచన

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక )



హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ నియోజక వర్గం ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం, ప్రచారం తీరు, ప్రత్యేకంగా చేపట్టిన ప్రణాళిక, ఎన్నికల ఫలితాలు, తధానంతర పరిణామాలు కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరగడం గతంలో 0 నుంచి 14 సీట్ల వరకు కాంగ్రెస్ పార్టీ ఎదగడం రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల పై రాజేందర్రావు ముఖ్యమంత్రితో చర్చించారు. అన్ని విషయాలను ముఖ్యమంత్రి ఓపిగ్గా విన్నారు. రాజేందర్ రావు కు ముఖ్యమంత్రి కొన్ని సూచనలు సలహాలు అందించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్ అన్న మీరు చాలా బాగా పనిచేశారు. ప్రజల్లో మీ మీద మంచి అభిప్రాయం ఉంది. పార్టీ గ్రాఫ్ పెంచారు. పట్టుదలతో పని చేస్తూ, మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారనీ వెన్ను తట్టి ప్రోత్సహించారు. ఎమ్మెల్యే ఎన్నికల వరకు ప్రజల్లోనే ఉండి ఇంకా పార్టీ గ్రాఫ్‌ను పెంచాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే వరకు అహర్నిశలు కష్టపడి పని చేయాలని రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలని రాజేందర్రావుకు ముఖ్యమంత్రి సూచించారు. స్వార్థం లేకుండా పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించారని సీఎం ప్రశంసించారు. కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఎన్నికైన కార్పొరేటర్లను కలుస్తానని, కరీంనగర్‌కు వచ్చి బహిరంగ సభలో పాల్గొని కరీంనగర్ ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా ప్రకటిస్తామని రాజేందర్‌రావుతో ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పదిమంది అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని రాజేందర్రావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఏమాత్రం అధైర్య పడకుండా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిరాటంకంగా పేదలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. కరీంనగర్ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ముందుండి వారి కష్టసుఖాల్లో తోడు నీడగా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు.కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని సీఎం సూచించారు. కరీంనగర్ ను తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారని రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా వెన్ను తట్టి అభినందించడం మరిచిపోలేనని రాజేందర్రావు పేర్కొన్నారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందుకెళ్తానని తెలిపారు. కరీంనగర్ గడ్డను కాంగ్రెస్ అడ్డాగా మారుస్తామని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో మొక్కనాటి పెళ్లిరోజు జరుపుకున్న భాస్కర్ దివ్య దంపతులు

- ప్రజా సేవే లక్ష్యం దిశగా గ్రామాభివృద్ధికి అంకితం
- అనుముల భాస్కర్ దివ్య దంపతుల సందేశం
- గజమాలతో ఘన సన్మానం భాస్కర్ దివ్య దంపతులకు శుభాకాంక్షల వెల్లువ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ దివ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అభిమానులు,పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా భాస్కర్ దివ్య దంపతులు హాజరై కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు.అంతకుముందు శుక్రవారం ఉదయం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త,మాజీ రాజ్యసభ సభ్యులు, జోగినిపల్లి సంతోష్ కుమార్ స్ఫూర్తితో చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటుకున్నారు.

అనుముల భాస్కర్ – దివ్య దంపతుల వ్యాఖ్యలు

“నీలోజిపల్లి గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము. ప్రజల విశ్వాసమే మాకు బలంగా ఉంది. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే నా లక్ష్యం. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తాను” అని “మా పెళ్లిరోజును ఈ స్థాయిలో జరిపి శుభాకాంక్షలు తెలియ జేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజల ఆశీర్వాదాలతో మా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం” అని పేర్కొన్నారు.అనంతరం అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న భాస్కర్ దంపతులకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు కొనుకటి కమలాకర్, గూడ బాల కిషన్, ఉమ్మారెడ్డి అనిల్ రెడ్డి, అనుముల శ్రీకాంత్, ఆవుల మల్లయ్య, పెంతల బాల్ రెడ్డి, కొనుకటి తిరుపతి, తిమ్మపురం సతీష్, ఎర్ర మల్లయ్య (పాపారావు), ఎర్ర ప్రతాప్ రెడ్డి, అనుముల దేవయ్య, ఎర్ర కిషన్, చెంచు సంపత్, ముసుజు నాగరాజు, ఎర్ర శ్రీనివాస్, ఆవుల లక్ష్మణ్, గూడ మధుకర్, పెంతల రాజు, అనుముల బాల కిషన్ తదితర పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## వీబీ గ్రామ్ జీ బిల్లును రద్దు చేయాలి

ఆత్మకూర్: ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక):




ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వీబీ గ్రామ్ జీ బిల్లు2025ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచి కూలీల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు. వామపక్షాలు, ప్రజా సంఘాల పోరాట ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతులు నల్లచట్టాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం స్ఫూర్తితో కూలీలు ఐక్యంగా ఉద్యమించి తమ పని హక్కులను రక్షించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొడవటంచ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం






**– భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి వారికళ్యాణంసందర్భంగా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న గండ్ర సత్యనారాయణరావుపద్మ దంపతులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. కళ్యాణానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు.త్వరలో జరగనున్న జాతర బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్లను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కొడవటంచశ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంచైర్మన్ నామినేని సంపత్ రావు పాలకవర్గం సభ్యులు దేవస్థానం ఈఓ మహేష్, ఆలయ అర్చకులు సిబ్బంది వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నార్సింగి పంచాయతీలో 'సీఎం' ఫోటో ఎక్కడ

నార్సింగి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక



నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ పాలన మొదలయ్యి రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు నార్సింగి మండల మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టలేదు.ప్రతీ ప్రభుత్వ కార్యాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రం తప్పనిసరిగా పెట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం తో పాటు సీఎం నమూనా చిత్రాన్ని సైతం విడుదల చేసింది. ఆదేశాలను అనుసరిస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి చిత్రాన్ని ఏర్పాటు కూడా చేశారు. కానీ నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయం లో మాత్రం ఆదేశాలను అనుసరించకుండా,తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.పంచాయతీ ఎన్నికలు జరిగి సర్పంచులు,వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలలు గడుస్తున్నా కార్యాలయంలో ఇంత వరకు సీఎం చిత్రం ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ సీటును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన ఆకుల సుజాత గెలవడం వల్లనే కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎంగా ఉన్న ముఖ్యమంత్రి చిత్రం ఏర్పాటు చేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.మొత్తం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న ఏ ఒక్క గదిలో కూడా సీఎం చిత్రపటం లేకపోవడం పై విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ పరంగా సర్పంచ్ ఏ పార్టీ నుంచి గెలిచినా రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా వ్యవహరిస్తున్న వారిని గౌరవించకపోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే సీఎం చిత్రపటం ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నల్గొండ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచులు

**– నల్గొండ నుండి నిడమనూరు వరకు బస్సు సౌకర్యం కల్పించాలి**

మాడుగుల పల్లి/నల్గొండ/ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):-




నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు నల్గొండ డిపో మేనేజర్కు వినతిపత్రం అందివ్వడం జరిగింది. కనేకల్ గ్రామ సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్, గ్యారకుంటపాలెం సర్పంచ్ కృపాకర్, గోపాలపురం సర్పంచ్ నాగరాజు, కేశవపురం సర్పంచ్ సరిత, ధర్మపురం సర్పంచ్ దశరథ, దాచారం సర్పంచ్ జానయ్య, ఆధ్వర్యంలో నల్గొండ నుండి కనేకల్ మీదుగా నిడమనూరు వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్ని గ్రామాల సర్పంచులు నల్గొండ బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నల్గొండ నుంచి నిత్యవసరాల కొరకు తిరిగేటటు వంటి ప్రజలు బస్సు సౌకర్యం లేక అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అన్ని గ్రామాల ప్రజలకి ముఖ్యంగా విద్యార్థులు రోజువారి కూలీలు ఉద్యోగులు, వృద్ధులు, మరియు వైద్య అవసరాల కోసం నల్గొండ మరియు నిడువనూరు ప్రయాణించవలసిన ప్రజల కి బస్సు సదుపాయం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణ సౌకర్యం లేకపోవడం వల్ల విద్య, ఉపాధి, వైద్యం, వంటి అత్యవసర అవసరాలపై అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక్కడి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నల్గొండ నుండి కనేకల్ మీదుగా నిడమనూరు వరకు ఉదయం ఒక్కసారి మరియు సాయంత్రం ఒక్కసారి బస్సు రాకపోకలకు ఏర్పాటు చేయవలసిందిగా గ్రామాల ప్రజలు కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గంటేకంపు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో వందశాతం ఫలితాలతో సత్తా చాటాలి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)28/02/26




పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటి వంద శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు. మిల్లెట్స్ తో పాటు ఇతర పౌష్టికాహారంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ ను తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. పరీక్షల భయం లేకుండా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకోవాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టి ఏకాగ్రతతో చదివితే మంచి మార్కులు పొందేందు కు అవకాశం ఉందన్నారు. పరీక్షల సమయంలో తగినంత నిద్రపోవడమే కాక పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. గత పరీక్షల్లోని ప్రశ్నా పత్రాలను పరిశీలించి పునశ్చరణ చేసుకుంటే పరీక్షలపై మంచి అవగాహన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు జహురుద్దీన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పట్టు కొమ్మలు

**– ప్రధానోపాధ్యాయులు వి ప్రియదర్శిని**

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక )



నేడు జెడ్ పి హెచ్ ఎస్ కొత్తూరు (బి) పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల స్వయం పరిపాలన మరియు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయనైనది కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి ప్రియదర్శిని మాట్లాడుతూ నేటి విద్యార్థులు మంచి క్రమశిక్షణ మంచి నైతిక విలువలు మరియు సమాజం పట్ల బాధ్యతగా మెలిగి దేశ భవిష్యత్ నిర్మాణం లో క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు భాస్కర్ ప్రసాద్ బాబు సురేష్ తారాబాయి సునీత కవిత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# బిఆరెస్‌లో భారీ చేరికలు



రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్ తొండుపల్లి బిఅరెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ, కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బారి ఎత్తున యువకులు బిఅరెస్ పార్టీలో చేరారు. శంషాబాద్ మండల మాజీ ఎంపిపి శ్రీ డిద్యాల విజయ శ్రీనివాస్ సమక్షంలో మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి యువతను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి తగిన ఫలితం లభిస్తుందని తెలిపారు. పార్టీలో జాయిన్ అయిన యువతలో తుప్పరా సునీల్, మంద శివ, బూర్గుల అశోక్, క్రిష్ణ, రాచమల్ల వెంకటేష్, రవీందర్, మదన్, జీవన్, నిఖిల్, నితిన్, ఋతిక్,తుప్పర హరి,కిషోర్,మంద మధు,దేశపగ మహేందర్,రాహుల్ పాల్ కండువాలు కప్పుకుని పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి అర్జున్, గిరి, చిలకమర్రి పరందాములు,రాచమల్ల రమేష్, పేదిరిపాటి మురళి,గౌస్ అలి,ఫాతిమా, కొండ దర్శన్ గౌడ్,రమేష్ రాథోడ్,పోతుగంటి వినయ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ ఉపాధ్యాయుని పదవి విరమణ కార్యక్రమం



చిలుకూరు ఫిబ్రవరి 28:( తెలంగాణ పత్రిక )

మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దిన అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి పదవి ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పాఠశాలలో 11 సంవత్సరాలుగా సేవలందించి ఎంతోమందికి విద్యా బుద్ధులు నేర్పించి ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దినటువంటి గొప్ప క్రమశిక్షణ, సేవా దృక్పథం మరియు నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నటువంటి ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అని కొనియాడారు, దాతల సహకారం మరియు రాజకీయ పెద్దల సహకారంతోటి విశాలమైన నూతన భవనాలు నిర్మించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు సౌకర్యాలు కలిగించారు, తోటి ఉపాధ్యాయుల సహకారంతో అంకిత భావం తోటి విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దారని ప్రశంసించారు, ఉద్యోగ విరమణ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు కైలాసపు ఏడుకొండలు చదివి వినిపించిన ప్రశంసా పత్రము సారాంశము సభలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది,

## జమ్మికుంటలో ఘనంగా 'వరల్డ్ టైలర్స్ డే'.

**– కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, టైలర్లు.**



హుజరాబాద్, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

కష్టపడే తత్వానికి, సృజనాత్మకతకు నిదర్శనమైన టైలర్ల సేవలను స్మరించుకుంటూ జమ్మికుంట పట్టణంలో 'ప్రపంచ టైలర్స్ దినోత్సవం' వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. స్థానిక గాంధీ చౌరస్తాలో జమ్మికుంట పట్టణ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలర్స్ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరయ్యి. టైలర్లందరికీ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి సంబరాల్లో పాలుపంచుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ "సమాజం లో ప్రతి ఒక్కరికీ అందమైన రూపాన్ని ఇచ్చే టైలర్లు, తమ కష్టాన్నే నమ్ముకుని జీవించే వృత్తి కళాకారులు. వారి సంక్షేమానికి, అభివృద్ధికి మన మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది." అని చైర్మన్ కొనియాడారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ తో పాటు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కనుమ శ్రీనివాస్, సభ్యులు మహేశ్వర్, మల్లికార్జున్, శ్రీహరి, సజ్జు, పట్టణంలోని టైలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామారెడ్డిలో దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్



కామారెడ్డి, ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )

పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, పెరుగుతున్న దోమల ఉధృతిని అరికట్టేందుకు రేపటి నుండి పట్టణవ్యాప్తంగా "దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్" చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల పలు వార్డుల్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని, ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పిన ఆమె, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ విభాగ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, 49 వార్డుల్లో విడతల వారీగా రసాయనాల పిచికీ చేపట్టే ప్రణాళిక సిద్ధం చేశారు.పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు క్రియాశీలకంగా పాల్గొనాలని, తమ వార్డుల్లో గల్లీలు తిరిగి నీరు నిల్వలు క్లీన్ చేసి యాంటీ-లార్వా ఆపరేషన్లు పర్యవేక్షించాలని కోరారు. డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్, గడ్డి కొట్టడం, సాయంత్రాల్లో ఫాగింగ్ మిషన్లు ముమ్మరం చేస్తామని తెలిపారు.ప్రజలు ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం 'డ్రై-డే' పాటించాలని విజ్ఞప్తి చేశారు. "ప్రజారోగ్యంలో మా ప్రభుత్వం రాజీ పడదు. కామారెడ్డిని దోమల రహిత పట్టణంగా మార్చుతాం" అని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మజీద్, మహేష్, బబులు, అన్వార్, వేణు, జావీద్, సానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్, జావన్లు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం.. పైప్‌లైన్ సర్వే



బిక్కనూరు, ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి)

పట్టణ కేంద్రంలో 9వ వార్డులో తీవ్ర నీటి సమస్య ఉండటంతో, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణ నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నామని వార్డు మెంబర్ గజ్జె వేణు తెలిపారు.సుమారు 200 మీటర్ల మేరకు నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు శనివారం సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు మెంబర్ గజ్జె వేణు, ఆర్‌టీఐ ప్రతినిధి రవీందర్, బీరు సింగ్, అర్జిత్ సింగ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.వార్డు మెంబర్ గజ్జె వేణు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఈ సర్వే చేపట్టాం. వేసవిలో నీటి సమస్యలు రాకుండా చూస్తాం" అని తెలిపారు. ప్రజలు ఈ చర్యలను స్వాగతించారు. త్వరలో పైప్‌లైన్ పనులు ప్రారంభమవుతాయని నాయకులు భరోసా ఇచ్చారు.

## ఇస్సాన్నపల్లిలో సివిల్ రైట్స్ డే



బిక్నూర్,ఫిబ్రవరి 28, ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

బికనూర్ మండలం ఇసనపల్లి గ్రామంలో గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. గ్రామ షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులు రాములు, సంఘ సభ్యులు, అధికారులు, మండల గీర్దవర్ బాలయ్య, షె కు హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ దోమకొండ, జీపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ కానిస్టేబుల్స్ వినయ్ కుమార్, రమేష్ తదితరులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో సివిల్ రైట్స్ యొక్క ప్రాముఖ్యత, గ్రామీణుల హక్కుల రక్షణపై చర్చ జరిగింది. సర్పంచ్ రాములు ప్రసంగిస్తూ, ప్రతి పౌరుడూ తన హక్కులను తెలుసుకోవాలి, సమాజంలో సమానత్వం కాపాడాలని పిలుపునిచ్చారు. షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులు రాములు కూడా గ్రామంలో జరుగుతున్న అన్యాయాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రజలలో ఐక్యత, హక్కుల అవగాహనను పెంచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.

# డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయం

**- రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ : హమీద్ షేక్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు ప్రతి ఏడాది రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు స్ఫూర్తిదాయకమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని,ప్రతీ ఒక్కరి పై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మసూద్, ముజీబ్ రెహ్మాన్, నజీర్, బాబా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధిలో జితేష్ వి.పాటిల్ సేవలు విశిష్టం

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి మాజీ జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ విశేష కృషి చేశారు. 2024 జూలై 16న బాధ్యతలు స్వీకరించి 26 ఫిబ్రవరి 2026 వరకు సమగ్ర దృష్టితో పరిపాలన నిర్వహించారు. బూర్గంపాడు సమీపంలో జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని స్వయంగా ఆసుపత్రికి చేర్చడం ద్వారా మానవతను చాటుకున్నారు.

**వ్యవసాయానికి ప్రాధాన్యం**

రైతుల ఆదాయం పెంపునకు మునగ సాగు, అంతర పంటలు, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి అనుబంధ వ్యవసాయాలను ప్రోత్సహించారు. చెరువుల్లో చేపల పెంపకం, సమీకృత వ్యవసాయ గృహాల ద్వారా ఒకే భూమిలో అనేక ఆదాయ వనరులు కల్పించారు. సేంద్రియ పద్ధతులు, జీవకర్బన తయారీపై అవగాహన కల్పించారు.

**యువత, మహిళల అభివృద్ధి**

నిరుద్యోగ యువతకు వృత్తి శిక్షణలు అందించి ఉపాధి మార్గాలు చూపించారు. మహిళా సంఘాలకు వ్యవసాయం, మేకల పెంపకం, కూరగాయల సాగు వంటి రంగాల్లో శిక్షణలు ఇచ్చి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడ్డారు.

**విద్యాఆరోగ్య రంగాల్లో చర్యలు**

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి మౌలిక వసతులు మెరుగుపరిచారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు తన కుటుంబం ప్రభుత్వ ఆసుపత్రినే ఆశ్రయించడం విశేషం.

**గిరిజనాభివృద్ధి**

సంస్థల సామాజిక బాధ్యత నిధులతో గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, తాగునీటి రంగాల్లో కార్యక్రమాలు అమలు చేశారు. గిరిజన ఉత్పత్తులకు దేశవ్యాప్త గుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నాలు చేశారు.

**భూవిజ్ఞాన రంగంలో ముందడుగు**

జిల్లాలోని ఖనిజ సంపదపై అధ్యయనం జరిపించి భూవిజ్ఞాన పరిశోధనలకు అనుకూల కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. దాంతో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సస్ యూనివర్సిటీ స్థాపనకు మార్గం సుగమమైంది.

**పర్యావరణ పరిరక్షణ**

ఇంకుడు గుంతలు, ఔషధ మొక్కల నాటకం, విత్తన భాండాగారాల ఏర్పాటుతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.



**పర్యాటకాభివృద్ధి**

దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం లో ప్రతి ఆదివారం నదీహారతి నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను సమర్థంగా నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

**రహదారులు మరియు సహాయక చర్యలు**

రహదారుల మరమ్మతులను వేగవంతం చేశారు. వరదల సమయంలో గగనయాన పరికరాల సహాయంతో సహాయక సామగ్రి అందించారు. ఉపాధి హామీ పనుల్లో స్వయంగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ సౌతేర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సంస్థలో అధ్యక్షుడు మరియు నిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. భద్రాద్రి అభివృద్ధి చరిత్రలో ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి.

# చిత్తుబొత్తు ఆడుతూ దొరికిపోయిన వ్యక్తులు

చేగుంట ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

రామంతాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చిత్తుబొత్తు ఆట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 24570 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నాము నలుగురు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయినారు ఇట్టి విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినది



## రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం మీద విశ్వాసం ఉంది

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండగా, వాటి కోసం పలువురు రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో వీహెచ్ కూడా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పార్టీలో తన పనితీరును చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలో పని చేసిన వారికే పదవులు దక్కుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వికారాబాద్‌లో జరిగిన డీసీసీ శిక్షణ తరగతుల్లో చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు వరకు పార్టీ కోసం పనిచేస్తూనే ఉన్నానని, అందుకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. పార్టీ కోసం తన పోరాట సామర్థ్యాలను చూసి అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో అందరికంటే ఎక్కువగా తనమీద కేసులు నమోదయ్యాయని అన్నారు. అయినప్పటికీ తాను భయపడటం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక సిపాయిగా, గాంధీ కుటుంబానికి విధేయుడిగా పనిచేస్తున్నానని అన్నారు. తనకు రాజ్యసభ అవకాశంపై పలువురు కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. తనకు ఫోన్లు చేసే వారికి ఒక విషయం చెప్పదలుచుకున్నానని, మన పని మనం చేసుకుంటూ వెళదామని అన్నారు. మిగిలినది అధిష్ఠానానికి వదిలివేద్దామని వ్యాఖ్యానించారు. జీవితంలో ఎవరికీ అన్యాయం చేయని తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తనకు రెండుసార్లు అన్యాయం జరిగినా పార్టీ జెండా మోస్తూనే ఉన్నానని తెలిపారు. తనకు అవకాశం ఇవ్వాలని మల్లికార్జున ఖర్గేను కలిసినట్లు తెలిపారు. అవకాశం ఇవ్వాలని సోనియా గాంధీకి కూడా లేఖ రాసినట్లు తెలిపారు. గడిచిన పదేళ్లలో తనకు ఎలాంటి పదవి లేదని అన్నారు.

## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

-మొదటిపేజీ తరువాయి

విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆర్యభట్ట హైస్కూల్ పై అధికారుల నిర్లక్ష్య వైఖరి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

విద్యార్థుల భద్రతపై ఆందోళన కలిగించిన ఆర్యభట్ట హైస్కూల్ ఘటన పై అధికారుల నిర్లక్ష్య వైఖరి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఫిబ్రవరి 24న జరిగిన సంఘటనకు నాలుగు రోజులు గడిచినా సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చదువుకోమని పాఠశాలకు పంపిన తమ కుమారుడిని నిర్మాణ పనుల వద్ద వినియోగించేందుకు ప్రయత్నించారని, అది ప్రమాదకర పరిస్థితులకు దారితీసిందని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. సంఘటనపై పూర్తి సమాచారం ఇవ్వకుండా నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టారని, పిల్లల భద్రత కంటే యాజమాన్య ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పాఠశాలపై గతంలోనూ విద్యార్థి ఆత్మహత్య ఘటన, అనుభవం లేని డ్రైవర్లతో బస్సుల నిర్వహణ, రవాణా భద్రతా నిబంధనల ఉల్లంఘనలు, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాల నడపడం, ఒకే నెంబర్‌తో రెండు వాహనాల వినియోగం వంటి ఆరోపణలు వచ్చినప్పటికీ కఠిన చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు గుర్తుచేస్తున్నారు. ఘటనపై మానవ హక్కుల వర్గాలు జోక్యం చేసుకొని పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా, బాధిత విద్యార్థి నాలుగేళ్లుగా ఇదే పాఠశాలలో చదువుతున్నాడని, ఇప్పుడు భద్రతపై నమ్మకం కోల్పోయామని చెప్పిన తల్లిదండ్రులు చెల్లించిన మొత్తం ఫీజును తిరిగి ఇవ్వాలని కోరుతున్నారు.




సంఘటన తీవ్రత దృష్ట్యా విద్యాశాఖ, రవాణా శాఖ, స్థానిక అధికారులు వెంటనే స్పందించాల్సి ఉండగా ఇప్పటికీ స్పష్టమైన చర్యలు లేకపోవడం పర్యవేక్షణ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. విద్యార్థుల భద్రతపై రాజీ పడితే తల్లిదండ్రుల విశ్వాసం దెబ్బతింటుందని, కేవలం తనిఖీలతో కాకుండా బాధ్యత నిర్ధారణతో కూడిన కఠిన చర్యలు అవసరమని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా స్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేసి నిజానిజాలు వెలికితీస్తారా లేదా అన్నదానిపై స్థానికులు ఎదురుచూస్తున్నారు.

# ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు







హుజురాబాద్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. వీణ ప్రణతి, హుజరాబాద్ సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ ముందుగా పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను సందర్శించి విద్యార్థులను అభినందించారు. అనంతరం సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడల్స్‌ను వారు ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి కె. వీణ ప్రణతి మాట్లాడుతూ... బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. 18 ఏళ్ల లోపు వారు వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ ప్రసంగిస్తూ... సోషల్ మీడియా వాడకంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, లింక్స్‌ను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. ఓటీపీలను ఎవరికీ చెప్పకూడదని, అలా చేస్తే బ్యాంక్ ఖాతాలు హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాగే బాల్య వివాహాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ... క్రమశిక్షణతో చదువుకుని చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు తీసుకుంటే మూత్ర పరీక్షల ద్వారా 30 రోజుల తర్వాత కూడా గుర్తించవచ్చని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బి. భాస్కర్, గ్రామ సర్పంచ్ దార సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తస్మీన్ నజ్మీన్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డిలో నేడు మేయర్, చైర్ పర్సన్ కౌన్సిలర్లకు సన్మానం

**- కామారెడ్డి ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సన్మానం**

కామారెడ్డి ,ఫిబ్రవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి: మార్చి 1న ఆదివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో పట్టణ ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పున్న రాజేశ్వర్, ఇతర జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు, పట్టణ ముదిరాజ్ సంఘ నాయకులు తెలిపారు. ముదిరాజ్ భవనంలో విలేకరులతో రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడారు. నిజామాబాద్ మేయర్ గా నూతనంగా ఎన్నుకోబడిన ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లాలోని ఇతర కార్పొరేటర్, కౌన్సిలర్లకు ఆదివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీలో ఏడుగురు ముదిరాజులు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారని, నిజామాబాద్ కార్పొరేటర్, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీలకు చెందిన ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు కౌన్సిలర్ల కు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి మున్సిపాలిటీల చరిత్రలో గతంలో ఎన్నడు ముదిరాజులు మేయర్, చైర్ పర్సన్ గా ఎన్నిక కాలేదని ఈసారి మున్సిపల్ ఎన్నికలలో పట్టణవాసులు ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు అవకాశం ఇచ్చారని, ఉమ్మడి జిల్లా ప్రజా



ప్రతినిధులకు సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముదిరాజులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సన్మాన సభను విజయవంతం చేయాలని పున్న రాజేశ్వర్ ఇతర నాయకులు కోరారు. కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు భూపాల్ విజయానంద్, నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు కాళ్ల రాజమణి గణేష్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, పిట్ల వేణుగోపాల్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాళ్ల గంగరాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు దాదే బాలరాజు, పిల్లి మల్లేష్, చింతల రమేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి ఎస్ఐ రాజు

**- పలు కిరాణా షాపుల్లో ఎన్ డి పి ఎస్ బృందం తనిఖీలు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గంజాయి డ్రగ్స్ అక్రమ రవాణాను నిరోధించేందుకు శనివారం మండల కేంద్రంలో మెదక్ జిల్లా నుండి వచ్చిన రవీందర్ నేతృత్వంలో ఎన్ డి పి ఎస్ బృందం వెల్దుర్తి పిఎస్ పరిమితుల్లో ఎస్సై రాజుతో కలిసి పలు కిరాణా షాపుల్లో నార్కోటింగ్ డ్రగ్స్ తనిఖీల్లో మాదకద్రవ్యాల పదార్థాలను తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయించిన లేదా రవాణా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజు హెచ్చరించారు. యువత మత్తుకు బానిస కావద్దని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## గర్శకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవలకు రావాలని ఆహ్వాన పత్రికను బూర్ల వెంకటేష్ స్రవంతి గారికి అందించిన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో స్వయంభు కోరిన కోరికలు తీర్చే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వెంకటేష్ స్రవంతి హాజరుకావాలని వారి నివాసం కి వెళ్లి మరి మరి కోరిన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్ అలాగే 03-03- 2026 రోజున బండ్లు తిరుగుట 04-03-2026 రోజున స్వామివారి రథోత్సవం మా గర్శకుర్తి గ్రామంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుగుతున్నది భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని కోరుతున్నాము.

## ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక

నిరుపేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఒక కళ ఆ కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వల్ల నా యొక్క కళ నెరవేరిందని కోరేం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్. మొగిలిపాలెం (డిష్)నర్సయ్య మరియు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు శనివారం రోజున ఇందిరమ్మ ఇంటి నూతనగృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నాము.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్**



కామారెడ్డి ,ఫిబ్రవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పేదలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను అందిస్తుందని కామారెడ్డి జిల్లా దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు. మండలంలోని చింతమాను పల్లి గ్రామంలో నీల లక్ష్మీ -నవీన్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం తాము ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రబోయిన స్వామి. ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్. డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాశీ మధు. శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి,శేఖర్, లావణ్య, బాలమణి, షమ్మీ బాల్ నర్సు సాౖరా రాజు.తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడైన నీల లక్ష్మీ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బట్టలు పెట్టి గౌరవించారు.

# ఘనంగా వరల్డ్ టైలర్స్ డే



చిలుకూరు ఫిబ్రవరి 28:( తెలంగాణ పత్రిక )

మండలంలోని బేతావోలు గ్రామంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ టైలర్స్ డే నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ మాట్లాడుతూ, కష్టపడి తత్వానికి సృజనాత్మకతకు నిదర్శమైన టైలర్ల సేవలను స్మరించుకుంటూ ప్రపంచ టైలర్ దినోత్సవం వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి ఈ సందర్భంగా టైలర్ల అందరికీ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్య క్రమంలో, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు నాగాటి రాములు, సిఐటియు మండల కార్యదర్శి గద్దె పాటి  కిరణ్, షేక్ జానీ, షేక్ షాంద్ పాషా, సూర్య ప్రకాష్, యూనియన్ అధ్యక్షులు షేక్ సైదా, కార్యదర్శి అంబాటి రేణుక, అన్నపూర్ణ, వెంకటేశ్వర్లు, వీరమల్లు, శ్రీను, నరసాని వెంకటేశ్వర్లు, షేక్ మైబేలీ, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు



మేడిపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

జడ్పిహెచ్ఎస్ మేడిపల్లి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికి తీసి మన నిత్యజీవితంలో సైన్స్ ఏ విధంగా మానవ జీవితానికి ముడిపడి ఉందో సైన్స్ ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు దాదాపుగా 46 ప్రదర్శనలు ప్రదర్శించి వాటి యొక్క పనితీరు గురించి చెప్పిన విధానం చూపరులను ఆకట్టుకుంది. అలాగే  సైన్స్ రంగంలో శాస్త్రవేత్తలు వారు చేసిన కృషి గురించి, వారు మన సమాజానికి సైన్స్ ఏ విధంగా ముడిపడి ఉందో ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్  మకిలి దాసు, మండల విద్యాధికారి ఆకుల నరసయ్య సార్,ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, మాజీ ఉప సర్పంచ్ మధు, మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, మరియు సైన్సు ఉపాధ్యాయులు , లక్ష్మణ్, స్వప్న ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

- జూనియర్ సహాయకునిగా రామా రావు సేవ ఎనలేని ది
- తాసిల్దార్ శ్రీనివాస్ చారి



వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నీ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ సహాయకునిగా రామారావు సేవలు ఎనలేనివని తాసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామారావు ను తాసిల్దార్ శ్రీనివాసాచారి ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడారు. పదవి విరమణ పొందుతున్న రామారావుకు నాకు మంచి స్నేహబంధం ఉండేదని ఎవరి నొప్పించే అతను కాదని సౌమ్యుడని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం అన్నప్పుడు పదవి విరమణ తప్పదని ఎవరికైనా ఎనక ముందు ఉంటుందని అన్నారు. శేష జీవితంలో ఆయురారోగ్యాలతో ఇంటిలిపాదులతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా పోయాయి

- బిజెపి ఎంపీ సమావేశం

కామారెడ్డి, ఫిబ్రవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయని, హోంశాఖను ఒవైసీ బ్రదర్స్ చేతిలో పెట్టారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కామారెడ్డి ఎమ్మెల్యే నివాసంలో శనివారం బీజేఎల్పీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీజేఎల్పీ సమావేశంలో తీర్మానాలు. వివరించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి హేయనీయమన్నారు. ఎమ్మెల్యేకే ఈ పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి పై గెలిచిన ఎమ్మెల్యేకు సెక్యూరిటీ ఇవ్వకుండా కాంగ్రెస్ గుండాల హత్యాయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేపై హత్యాయత్నానికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై కేసు నమోదు చేయకుండా బీజేపీ కార్యకర్తలపై దాడిచేసి అరెస్ట్ చేయడం కక్షసాధింపు చర్యలో భాగమేనన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గతి తప్పాయని, బాన్సువాడ, నాగర్ కర్నూల్, నిర్మల్ ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో హోంశాఖ మంత్రి లేదని, సీఎం దగ్గరే ఆ శాఖ ఉందని, వీటన్నింటికి సీఎం రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీజేఎల్పీ



సమావేశంలో ఈ మేరకు పలు తీర్మానాలు చేశామని శాసనసభాపక్ష నేత పేర్కొన్నారు. కేంద్రం తెచ్చిన బడ్జెట్ దేశాభివృద్ధికి పెద్దపీట వేసిందని, దీనికి ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశామన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. ఇందుకోసం పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్థాయిలో ఇంటింటికి బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని ప్రచారం నిర్వహించాలని సూచించారు.

# రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం

- రాహుల్ గాంధీ  ఈ దేశానికి ప్రధాని కావాలి
- జగ్గారెడ్డి టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్

సంగారెడ్డి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నాయకత్వంలో పదేళ్ల యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఈ దేశం లో ని గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా నిలబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది సమాచార హక్కు చట్టాన్ని తెచ్చి దేశ ప్రజలకు ప్రతీ ప్రభుత్వ వ్యవస్థ జవాబుదారీ గా ఉండేలా, ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు ఉంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నష్టపోతు ఒదని తెలిసినా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన చరిత్ర సోనియా గాంధీ, రాహుల్ గాంధీలది ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఐఐటి హైదారాబాద్‌ను సంగారెడ్డిలో  ఏర్పాటు చేసిన ఘనత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలది నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం తో పాటు ఇక్రిశాట్, బిహెచ్ఈఎల్, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ (ఎద్దు మైలారం) పఠాన్ చేరులో బిడిఎల్, ఐడిపిఎల్ లాంటి ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను తెలంగాణ ప్రాంతం లో ఏర్పాటు చేసిన చరిత్ర రాహుల్ గాంధీ ముత్తాత  ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, నాయనమ్మ ప్రధాని ఇందిరా గాంధీ లది ఈ దేశంలోని  యువతి యువకులకు 18 ఏళ్ల కే ఓటు హక్కు కల్పించి వారి ఎదుగుదలకు అవకాశం కల్పించింది ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ,  కాంగ్రెస్ పార్టీ లే ఈ దేశంలో ని యువతి యువకుల ఉద్యోగాల కల్పన



కోసం ఐటి రంగాన్ని ప్రవేశ పెట్టి  ఐటి రంగాన్ని అభివృద్ధి చే యడమే కాకుండా ఈనాడు మనం ఉపయోగిస్తున్న సెల్ ఫోన్ ల కు బీజం అనాడు రాహుల్ గాంధీ నాన్న , మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తెచ్చిన టెలికాం విప్లవమే కారణం ఈరోజు ఫలితాలు అనుభవిస్తున్న ఈనాటి యువతి యువకులు ఈ విషయాన్ని గ్రహించండి. అందుకే ఈ దేశం ఉద్యోగ,వ్యవసాయపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలి. ఈ దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధాని నీ చేయాలి.

# వైద్యులపై దాడి చేయడం హేయనీయమైన చర్య

- ప్రజల ఆరోగ్యం కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్న వైద్యులపై దాడి
- సామాగ్రిని ధ్వంసం చేయడం హేయనీయమైన చర్య
- హుజురాబాద్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి.

హుజురాబాద్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

హైదరాబాదులోని రెండు ఆసుపత్రులలో రోగి మృతికి కారణం వైద్యులు అంటూ వారి బంధువులు ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రిలో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేయడం జరిగింది. దీనికి నిరసనగా.కరీంనగర్ జిల్లా జమ్మికుంట హుజరాబాద్ ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్క డాక్టరు తన శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని దురదూశావశాత్తు చికిత్స జరుగుతున్న సమయం లో రోగి ప్రాణాలు కాపాడలేకపోయినందుకు డాక్టర్లు శతవిధాలుగా బాధపడడం జరుగుతుందని వారి మృతికి వైద్యులే కారణమంటూ బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై ఆసుపత్రులపై దాడి చేయడం సరైన చర్య కాదని అన్నారు. వైద్యం అందించడంలో ప్రతి ఒక్క డాక్టరు కృషి చేయడం జరుగుతుందని పొరపాటున జరిగే మరణాలవల్ల వైద్యులే కారణమంటూ దూషిస్తూ దాడులు చేయడం సరైన



చర్య కాదని ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వైద్యం చేస్తున్న డాక్టర్లను కాపాడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నిరసనలో వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రాణి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, ఉడుగుల సురేష్ ,డాక్టర్ కిషోర్, ఆకుల శ్రీనివాస్, సురేష్,శరత్,ప్రణీతతో పాటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



- సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తిని పెంచుతాయి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ డౌహిల్ స్కూల్ మరియు క్రిష్ణ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ లలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రయోగాత్మక నమూనాలను, పరిశోధనలను ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నేటి బాలలే రేపు శాస్త్రవేత్తలని సైన్స్ ఫెయిర్లు విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచి ఆసక్తిని పెంచుతాయని వారు అన్నారు. ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న



తన ప్రసిద్ధ పరిశోధన రామన్ ఎఫెక్ట్“ కనుగొన్నందుకు గుర్తుగా ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా ఎంచుకున్నారు. మానవాళి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయుల ను, స్కూల్స్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్ నాయకులు దేశిది శేఖర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**- విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)

మణుగూరు: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించి, వివిధ శాస్త్రీయ నమూనాలు, సైన్స్ రంగోలి, పోస్టర్ తయారీ ప్రదర్శనలను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఏ విషయాన్నైనా గుడ్డిగా నమ్మకుండా పరిశీలించి, విశ్లేషించే అలవాటు అలవరుచుకోవాలని అన్నారు. భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవ థీమ్‌గా ఉన్న "ఉమెన్ ఇన్ సైన్స్ కటలైజింగ్ వికసిత భారత్" నేపథ్యంలో శాస్త్ర రంగంలో మహిళల పాత్ర మరింత ప్రాముఖ్యత సంతరించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ స్కిట్లు, ఏ టు జెడ్ శాస్త్రవేత్తల పరిచయ ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వేణు, మస్తానయ్య,వెంకన్న, దయానంద్, మమత, స్రవంతి, రజియా, బిందు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను అవమానించడం హేయమైన చర్య

**- తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు**

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి భంగం కలిగే విధంగా మాట్లాడటం దురదృష్టకరం. రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ జీతాలు తీసుకుంటున్నప్పటికీ కేవలం ఉపాధ్యాయుల జీతాల గురించి నివేదికల పొందుపరిచి, ప్రజలను తప్పుదోవ పట్టించడంసరి దుర్మార్గం. విద్యా కమిషన్ చైర్మన్ గురువారం ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో ఉపాధ్యా యుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉంది. ఈ కమిషన్ లో ఉన్న ఏ వ్యక్తి కూడా విద్యారంగానికి సంబంధించిన వారు ఉండకపోవడం శోచనీయం. విద్యకు సంబంధించిన అంశాలను కాకుండా ఆర్థిక విష యాలను ప్రస్తావించే అధికారం విద్యా కమిషన్కు ఎక్కడిది. ఉపాధ్యాయ లోకం పట్ల కమిషన్ చైర్మన్ విషాన్నికక్కడం సమంజసం కాదు.వెంటనే ఆ అంశాలను నివేదిక నుంచి తొలగిం చాలని ఉపాధ్యాయుల పట్ల చేసిన వ్యాఖ్యలకు విద్యా కమిషన్ చైర్మన్ సభ్యులు బహిరంగ క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల గురించి పొందుపరిచి ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఉపాధ్యాయులు చేస్తున్న సేవలకు తగిన వేతనాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పీఆర్సీ అమలు చేస్తుందని మన రాష్ట్రంతో పోలిస్తే పోరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర తో పాటు ఇంకా నాలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయులకు ఇంకా ఎక్కువ వేతనాలు అందుతున్నాయి. వీళ్లది విద్యా కమిటీ మాత్రమే,PRC కమిటీ కాదనే విషయాన్ని గ్రహించాలి. వీరి ఆలోచనలు ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా లేవు. బడుల మూసివేతకు అనుకూలంగా ఉన్నాయి. ఈ చర్యల వల్ల బడుగు బలహీన వర్గాల కు విద్య దూరమయ్యే ప్రమాదం ఉంది. ఉపాధ్యాయులను కించపరిచే అంశాలను నివేదికలో ఉన్నయండి తొలగించినట్లయితే తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమములు చేస్తుంది.



# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 15వ వార్షికోత్సవం

**- మేడిపల్లిలో అంబరాన్నంటిన సంబరాలు!**

మేడిపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

జగిత్యాల జిల్లా మేడిపల్లిలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 15వ వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా, వైభవంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ప్రక్కన గల పి ఎన్ ఆర్ గార్డెన్‌లో పండుగ వాతావరణంలో మెరిసిపోయింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్ , చైర్మన్ కుందారపు జితేందర్ , డైరెక్టర్లు గ్యాద నాగరాజు , గంగాధర్ , గ్రామ సర్పంచ్ మాకిలి దాసు , ఉప సర్పంచ్ ఆర్మూరి అర్జున్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ కుందారపు జలంధర్ , మెడిపల్లి మండల ప్రెస్ ప్రెసిడెంట్లు దయాకర్ , కిషోర్ , మండల విలేకరులు తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్ మాట్లాడుతూ, "శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గత 15 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోంది. భవిష్యత్తులో కూడా ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతాము" అని తెలిపారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు, స్కిట్స్ తదితరాలతో అందరినీ అలరించారు. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, ఆహ్వానితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలు విజయవంతంగా ముగియగా, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. 15 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని స్మరించుకుంటూ పాఠశాల మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షించారు.




# ఘనంగా సైన్స్ దినోత్సవం

ఆత్మకూరు: ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక):

దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత ప్రముఖ భారత శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులు శాస్త్రవేత్త జీవిత విశేషాలను స్మరించుకుంటూ ఆయన ఆవిష్కరణల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినులు స్వయంగా రూపొందించిన పలు శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన వనరులు, ఆరోగ్య సంరక్షణ, అంతరిక్ష విజ్ఞానం, వ్యవసాయ సాంకేతికత తదితర అంశాలపై రూపొందించిన మోడళ్లు ప్రతిభను ప్రతిబింబించాయి. ప్రతి ప్రాజెక్టును విద్యార్థులు స్పష్టంగా వివరించి సందర్శకుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఉత్తమ ఎగ్జిబిట్లు ప్రదర్శించిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ శ్రీలత చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకుని, ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞానం సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొంటూ శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సైన్స్ దినోత్సవాన్ని విజయవంతం చేశారు. మొత్తం పాఠశాల ప్రాంగణం శాస్త్రీయ ఆవిష్కరణలతో కళకళలాడింది.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశమైన బిజెపి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు



కామారెడ్డి, ఫిబ్రవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రానున్న తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు బిజెపి శాసనసభా పక్ష సమావేశం కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారంనిర్వహించరూ కామారెడ్డి ఎమ్మెల్యే, బిజెపి శాసనసభాపక్ష ఉపనేత శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంలో నిర్వహించిన ఈ కీలక భేటీ లో ఎమ్మెల్సీ శ్రీ సీ.అంజిరెడ్డి , బిజెపి శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసన సభాపక్ష ఉపనేత, అదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్‌బాబు, ముధోల్ ఎమ్మెల్యే శ్రీ రామారావు పవార్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాడల్ ఐక్యరాజ్య సమితి



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఫిబ్రవరి

మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరమ్ సహకారంతో మాడల్ ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ జిల్లా విద్యాధికారి విజయ, జెడ్పి సీఈవో ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, హవెలి ఘనపూర్ ఎంఈఓ మధుమోహన్, సీఎమ్ఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్ హాజరయ్యారు. న్యాయ నిర్ణయతలుగా మెదక్ ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు, చైర్మన్ రవిబాబు, వైస్ చైర్మన్ నర్సింలు, అనుసంధాన కర్తగా ప్రభాకర్, సూపర్వైజర్లు గా దేవి సింగ్,సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, ప్రశాంత,భూలి బాయి,సంగీత, సుజాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాల నుండి ఇద్దరు ఇద్దరు విద్యార్థుల చొప్పున 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొని, ఆ దేశాల తరపున చర్చలో పాల్గొనడం జరిగింది. 10 పాఠశాలల నుండి జర్నలిస్టుగా పదిమంది విద్యార్థులు వ్యవహరించారు. సమావేశంలో పాల్గొని ప్రసంగించినటువంటి విద్యార్థులను 11 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగింది ఏ ఎం ఓ సుదర్శనమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లాలక్ష్మణ్, స్వరూప రాణి,కిషన్ ప్రసాద్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ పై విద్యార్థులకు అవగాహన



కామారెడ్డి ,ఫిబ్రవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, భిక్నూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణ పై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానధ్యాపకురాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ఇర్షాద్ అలీ, కృష్ణ తేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఇర్షాద్ అలీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

– ఎస్బి ఎస్సై సూర్యనారాయణను ఘనంగా సత్కరించిన ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ శనివారంతో పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు.37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన సూర్యనారాయణ సేవలు ప్రశంసనీయం అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 37 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ఎస్పీకి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం.



కోదాడ, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక)

సివి రామన్ పరిశోధన ఫలితాన్ని పురస్కరించుకొని నేషనల్ సైన్స్ డే గా శనివారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా ఈజీఎమ్ మురళీకృష్ణ, ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈజిఎం మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన జ్ఞానాన్ని సంపాదించుకుంటూ ఆ జ్ఞానంతో అభివృద్ధి చెందుతూ మంచి విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థులు సివి రామన్,అబ్దుల్ కలాం లాంటి మేధావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. నేడు ప్రపంచంలో మొత్తం సైన్స్ మీదనే ఆధారపడి నడుస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకట్,ప్రిన్సిపాల్ గోపాలస్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ క్యాలెండర్ ఎమ్మార్వో విఠల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరణ...




తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ .బోధన్ మండలం. ఫిబ్రవరి 28..

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం 2026 సంవత్సర క్యాలెండర్‌ను బోధన్ తహసీల్దార్ విఠల్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. శనివారం మీ సేవ యూనియన్ అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విఠల్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్, మీ సేవ ఆపరేటర్లు నవీన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రైతాంగానికి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి. రొండి శ్రీనివాస్ సిపిఎం జిల్లా నాయకులు

వేములపల్లి ఫిబ్రవరి28 తెలంగాణ పత్రిక:



తెలంగాణ రాష్ట్రంలో రైతులు రబి సీజన్ వరి ధాన్యం పండించుకోవటానికి పంట వేసుకోవడం జరిగింది దానికి ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఎకరానికి 6000 రూపాయలు ఇస్తాము అని చెప్పి ఇంతవరకు ఇవ్వనటు వంటి పరిస్థితి పెట్టుబడి సాయం అనేది రైతులు నారు పోసుకుని నాట్లు పెట్టే వరకు ఇవ్వాలి కానీ రైతులు పెట్టిన పొలాలు ఇంకొక 30 రోజులైతే కోతకొచ్చే పరిస్థితి కానీ ప్రభుత్వం రైతుల పక్షాన కాకుండా కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ముగాస్తున్న టువంటి పరిస్థితి ఇప్పటికైనా రైతు భరోసా నిధులు వెంటనే మంజూరు చేయాలి లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తాము కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కోడి రెక్క వెంకన్న వీరయ్య వెంకటేశ్వర్లు సుజాత లక్ష్మమ్మ పున్నయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

– మల్కాజ్ గిరి కమిషనరేట్ రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ దీ. మాన్ సింగ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక




రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు రోడ్డుపై ప్రయాణించే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, వాహనం యొక్క కండిషన్ చూసుకోవడం, నిర్దేశించిన వేగంలో ప్రయాణించాలని సూచించారు. 100% ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చిలుకానగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజు కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ అక్కిటి ఆగం రెడ్డి నల్లవల్లి మహేందర్, మంచాల రఘు, శ్రీరాములు, అమర్, కూరేలి యాదగిరి, కొంద్ర రాములు, రామ్ చర్ల బలరాం, పల్నాటి కిష్టయ్య , మారపాక నాగయ్య, పల్నాటి డేవిడ్, జెర్రిపోతుల చంద్రయ్య, పల్నాటి రమేష్ ,పగడం రాంనర్సయ్య, జంగన్న, జగదీష్, నా రోజు రాధాకృష్ణ, శివ, సోను, చింటూ, నరేష్, కనుకుంట్ల రవి, కనుకుంట్ల స్వామి, పల్నాటి లోకయ్య, చుక్క పరశురాం, కిరణ్, సోనా, సందీప్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అమరజీవి కామ్రేడ్ మట్ట సత్యనారాయణ 26 వర్ధంతి ఘనంగా నిర్వహణ

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 28



శనివారం నాడు మండల పరిధిలోని మొద్దల గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ మట్టా సత్యనారాయణ. 26. వ. వర్ధంతి. మాజీ జిల్లా కమిటీ. సభ్యులు. దొడా లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది మొట్టమొదట మట్టా సత్యనారాయణ గారి స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను గ్రామ శాఖ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య ఎగురవేశారు తరువాత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలను పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు వేసి ఘనంగా నివాళులర్పించారు తరువాత దొడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మోరంపూడి శ్రీనివాసరావు దొడ్డ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మట్టా సత్యనారాయణ తన జీవితాంతం ఎర్ర జెండా పట్టుకుని పేదల కోసం కష్టజీవులు కోసం వారి వారి సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని. ఈ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రపంచంలోనే మహత్తరమైన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండాను ఎత్తుకొని తన ప్రాణం ఉన్నంతకాలం పని చేశారని. వారి ఉన్నంతకాలం పేద ప్రజలలో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసి పేద ప్రజల మనిషి అని గుర్తింపు పొందిన మహానుభావుడని నిజమైన కమ్యూనిస్టు జీవితాన్ని గడిపారని వారి ఆశయాలతో మనం పని చేయాలని మట్టా సత్యనారాయణ కి ఘనమైన నివాళులర్పించారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ సభ్యులు కూచిపూడి రవి. ఎస్కే నభి. గుండు రామ్మూర్తి. సత్యనారాయణ గారి కుటుంబ సభ్యులు మట్టా స్టాలిన్. చంద్రశేఖర్. ఓ బెళ్ళ నేని గోపాలరావు. మనుమరాళ్ళు. సాధ్వి. బౌవ్య. కూచిపూడి నాగ వెంకట సతీష్. గ్రామ పెద్దలు. దొడ్డా చిన్న సత్యనారాయణ. సోయం వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు పరిధిలోని మొద్దల గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ మట్టా సత్యనారాయణ. 26. వ. వర్ధంతి. మాజీ జిల్లా కమిటీ. సభ్యులు. దొడా లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది మొట్టమొదట మట్టా సత్యనారాయణ స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను గ్రామ శాఖ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య ఎగురవేశారు తరువాత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలను పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు వేసి ఘనంగా నివాళులర్పించారు తరువాత దొడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మోరంపూడి శ్రీనివాసరావు దొడ్డ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మట్టా సత్యనారాయణ తన జీవితాంతం ఎర్ర జెండా పట్టుకుని పేదల కోసం కష్టజీవులు కోసం వారి వారి సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని. ఈ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రపంచంలోనే మహత్తరమైన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండాను ఎత్తుకొని తన ప్రాణం ఉన్నంతకాలం పని చేశారని. వారి ఉన్నంతకాలం పేద ప్రజలలో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసి పేద ప్రజల మనిషి అని గుర్తింపు పొందిన మహానుభావుడని నిజమైన కమ్యూనిస్టు జీవితాన్ని గడిపారని వారి ఆశయాలతో మనం పని చేయాలని మట్టా సత్యనారాయణ కి ఘనమైన నివాళులర్పించారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ సభ్యులు కూచిపూడి రవి. ఎస్కే నభి. గుండు రామ్మూర్తి. సత్యనారాయణ కుటుంబ సభ్యులు మట్టా స్టాలిన్. చంద్రశేఖర్. ఓ బెళ్ళ నేని గోపాలరావు. మనుమరాళ్ళు. సాధ్వి. బౌవ్య. కూచిపూడి నాగ వెంకట సతీష్. గ్రామ పెద్దలు. దొడ్డా చిన్న సత్యనారాయణ. సోయం వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను తొలగించేందుకు కృషి చేయాలి

– తగిరెడ్డి దేశి రెడ్డి, నంగునూరు మండలం విద్యాధికారి

నంగునూరు, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక)





మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు విద్యార్థులు కృషి చేయాలని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ అంశాల్లో విద్యార్థులు ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. సేంద్రియ వ్యవసాయం, భూకంప అలారం, పంటల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ తదితర 36ప్రదర్శించి వివిధ అంశాల్లో విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. పాఠశాలలో నమూనా వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు డాక్టర్లు (కార్డియాలజిస్ట్, గైనకాలజిస్ట్, డెర్మటాలజీస్ట)గా వ్యవహరించి వివిధ (రక్త పరీక్షలు) నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సిద్దిపేట వైద్యురాలు రాచకొండ సాయిశ్రీ సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఆడపిల్లల్లో వచ్చే జబ్బులు పరిశుభ్రత ప్రాధాన్యత పై మార్గదర్శనం చేశారు. నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న బి.ప్రశాంత్ నిత్యజీవితంలో సైన్స్ ప్రాధాన్యత అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషిస్తూ సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు పాటుపడాలని కోరారు సైన్స్ మానవ జీవితాన్ని సుఖమయం చేస్తుందని తెలిపారు. శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే అందిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తొమ్మిదవ తరగతి విద్యార్థిని గోడెపు కారుణ్య సీవీ రామన్ వేశ ధారణలో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, సైన్స్ ఉపాధ్యాయులు గణపతి, కనకయ్య. మన్మోహన్ రెడ్డి, త్రివిక్రమ్‌శర్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతో పరిశీలిస్తే...విజ్ఞాన విషయాలు వెలుగులోకి..

– దాసరి సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మగ్దుంపూర్

నంగునూరు, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):



విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలిస్తే అనేక విజ్ఞాన విషయాలు వెలుగులోకి వస్తాయని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అన్నారు. శనివారం పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని (నేషనల్ సైన్స్ డే ను) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. విజ్ఞాన పరికరాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులచే ప్రయోగాలు చేయించారు. అనంతరం వ్యాస రచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. మన చుట్టూ జరిగే సంఘటనల వెనుక ఉండే విజ్ఞానాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశు రాములు, భైరు సత్తయ్య, ధీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజయ్య, తడకంటి రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాకాల యాదమ్మ, పారిశుద్ధ్య కార్మికురాలు అమ్ముల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# వృక్షాలను దేవతల గా భావించి కాపాడుకోవాలి





**- గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ప్రధానోపాధ్యాయుడు, నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్**

**నంగునూరు, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):**

వృక్షాలను దేవతలుగా భావించి కాపాడుకోవాలని సిద్దిపేట జిల్లా నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామిగౌడ్ అన్నారు. నంగునూరులోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న రావి చెట్టును శనివారం మదర్ ట్రీ (మాతృ వృక్షం అంటే చెట్టమ్మ)గా ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితే మనలను కాపాడుతుందని చెప్పారు. ప్రకృతిని విధ్వంసం చేయడం వల్ల పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రాచీన కాలంలో వృక్షాలను దైవాలుగా భావించడం వల్లనే ప్రాచీన సమాజం మనుగడ సాగించిందని చెప్పారు. వృక్షాలను కాపాడకపోవడం వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతిని విపరీత పరిణామాలకు దారి తీస్తోందన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు గిరి తిరుపతి, వై.రామ గోపాల్ రెడ్డి, జి కన్యాలాల్, కొత్తపల్లి రవి, వంశీకృష్ణ, ఎం.అనిత, అంబిక, పి. రాజు, ఏల రాజిరెడ్డి, ఎం.నగేశ్, ఎం సుశీల, ఎం గణేశ్, జి శశికళ, పోల్సాని సుధాకర్, దాసరి పెంటయ్య, మధుసూదన్ రెడ్డి, పి .నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**బక్రీచేప్యాలలో...**

తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థను స్ఫూర్తిగా తీసుకొని వృక్షాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో సిద్ధిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం బక్రి చెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పురాతన చెట్టును మదర్ ట్రీ (చెట్టమ్మ) గా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మామిడి పూర్ణ చంద్రరావు, వర్కోలు లక్ష్మయ్య, సుహాసిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చట్టం వేషధారణలో విద్యార్థిని ఆకట్టుకున్నారు.

# కోకాపేట నియో పోలీస్ లోని భూమికి ప్రత్యామ్నాయంగా శంషాబాద్ లోని హెచ్ఎండిఏ భూమీ కేటాయింపు

**రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక.**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల తహసిల్దార్ రవీందర్ శనివారం నాడు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విశాఖ శారదా పీఠానికి శంషాబాద్లో రెండు ఎకరాల స్థలం కేటాయించినట్లు తహసిల్దార్ రవీందర్ దత్తు పేర్కొన్నారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు అయితే గండిపేట మండలం కోక పేటలోని న్యూ పోలీసులు విశాఖ శారదా పీఠం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం భూమి కేటాయించడంతో అక్కడ ఆలయాన్ని నిర్మించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అక్కడికి విచ్చేసి నిత్యం పూజలు జరుపుతున్నారు. అయితే ప్రభుత్వం ఆ స్థలాన్ని క్వార్టర్ పార్కు నిమిత్తం కేటాయించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు శనివారం రెవెన్యూ పోలీసులు అధికారులు భారీగా అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తడంతో మాజీ మంత్రి హరీష్ రావు అక్కడికి చేరుకొని ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు భూమికి ప్రత్యామ్నాయంగా సర్కార్ శంషాబాద్ లోని హెచ్ఎండి



కు చెందిన సర్వేనెంబర్ 725/ 19లో శారదా పీఠానికి రెండెకరాల భూమిని కేటాయించినట్లు శంషాబాద్ మండల్ తహసిల్దార్ రవీందర్ దత్తు తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రమాదంలో గాయపడి వైద్యం చేయించుకునే స్థోమత కరవై..

**- కార్మికుని మృతి**
**- పరామర్శించిన కార్మిక సంఘ నేత**

**నంగునూరు, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దినసరి కార్మికుడు పంగ నరసింహారెడ్డి ఇటీవల మృతి చెందాడు. నరసింహారెడ్డి రోజు పని చేస్తే గాని కుటుంబం గడవని పరిస్థితి. ఈ స్థితిలో ఈ నెల 21 వ తేదీన కూలి పనికి వెళ్లిన నర్సింహారెడ్డి ద్విచక్ర వాహనంపై నంగునూరు నుండి సిద్ధన్నపేటకు వస్తుండగా వాహనం అదుపు తప్పింది. ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న ఓమిని వాహనానికి ఢీకొట్టింది. దీంతో నరసింహారెడ్డికి కాలుతో పాటు తలకు తీవ్రమైన గాయం అయ్యింది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆస్పత్రికి వెళ్లడానికి నిర్లక్ష్యం చేశారు. రెండు రోజుల అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించింది. దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆలస్యం కావడంతో కాలుకు తలకు తగిలిన గాయంతో బ్లడ్ ఇన్ఫెక్షన్ కావడంతో చికిత్స పొందుతూ గాంధీ హాస్పిటల్ లో మరణించినాడు. నరసింహారెడ్డి మరణించిన విషయాన్ని కార్మికుల ద్వారా తెలుసుకున్న జిల్లా ఆటో డ్రైవర్ కార్మిక విభాగం అధ్యక్షుడు, నంగునూరు మండల బీ ఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్ శనివారం పరామర్శించారు. మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి తీసుకువెళ్లి కార్మికుడు ఆయన నరసింహా



రెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. నంగునూరు గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు ఆరే శ్రీనివాస్ గౌడ్ తల్లి ఆరే విజయ అనారోగ్యంతో మరణించడంతో శ్రీనివాస్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో కార్మిక విభాగం కమిటీ సభ్యులు ఆంజనేయులు. మండల కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి వానరాశి హనుమంతు, హమాలి సంఘం కార్యదర్శి గజ్జల మధు సూదన్ రెడ్డి, సుధాకర్, పంగ తిరుపతిరెడ్డి, పంగ మల్లారెడ్డి. పంగ రాజేందర్ రెడ్డి, పుల్లగూర్ల శ్రీనివాస్ రెడ్డి, సంపత్, డాకూరి రాజి రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

**- ఘన చరిత్ర గలిగిన పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**
**- ఉన్నత లక్ష్యం కోసం విద్యార్థులు నిరంతరము పాటుపడాలి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్..**

**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):-**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు పాఠశాల వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు మండల విద్యాధికారి ధర్మనాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించి నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పాఠశాల స్థాపితమై సుమారు 75 సంవత్సరాలు పూర్తయినది ఈ పాఠశాలలో ఎందరో విద్యార్థులు చదివి ఉన్నత స్థానంలో స్థిరపడినారు ఈ పాఠశాలకు ఘన చరిత్ర గలదు ఈ పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును బాటలు వేయాలని, విద్య పేదరికం దూరం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని



అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని జి .బేబీ రాణి విద్యార్థులందరికీ సొంత ఖర్చుతో చక్కటి భోజనాన్ని అందించారు. ఈ సందర్భం గా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈరోజు పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్,అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద, కాంతయ్య, మీనా, జానయ్య, జంగయ్య, స్వామి, లక్ష్మయ్య, భవాని, శాంతాబాయి, సుప్రజ,రేణుక, తనూజ, ధనమ్మ,పేరయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు

**- నాచారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్**
**- ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక**

త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల కొరకు సిద్ధమైన విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యం లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శనివారం నాచారం డివిజన్లోని ప్రభుత్వ ప్రైవేటు స్కూల్లో విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలంతా బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు నీ పాఠశాల గురువులకు మన ప్రాంతా నికి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేస్తున్న సాయి జన్ శేకర్ ను అభినందిం చారు. కాబోయే రోజుల్లో పిల్లలు బాగా చదివి ఎంబీబీఎస్ ర్యాంక్ కనుక సాధిస్తే స్పష్టంగా ఐదు సంవత్సరాలు చదివిపిస్తానని ఇప్పటికే సుమారు రెండు వందల మందికి ఫీజులు చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# స్నేహితుని కుటుంబానికి అండ

**- రూ.21 వేల ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు**



**నంగునూరు, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):**

తమతో కలిసి చదువుకుని చనిపోయిన తోటి విద్యార్థి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. తమకు తోచిన ఆర్థిక సాయం చేసి ఆత్మీయ స్నేహితుడికి నివాళులు అర్పించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గుండా రజనీకర్ మూడు రోజుల కిందట అనారోగ్యంతో మరణించారు. గుండా రాజుతో కలిసి నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న తోటి విద్యార్థులు శుక్రవారం గుండా రజనీకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రజనీకర్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తక్షణ సాయం కింద రూ.21,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఆపద సమయంలో ఆదుకునే వారే ఆత్మీయ స్నేహితులని నిరూపించారు. ఈ సందర్భంగా రజనీకర్‌తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుని బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థు లు డాకూరి శ్రీనివాస్ రెడ్డి, బూరుగు(మద్దూరు) కృష్ణ, అర్షం నవీన్ కుమార్, పరకాల మహేందర్ రెడ్డి, కారంపూరి మల్లేశం, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ అనగోని పరుశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి దేశాభివృద్ధికి తోడ్పడాలి.

**రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక.**



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలర్‌దేవ్‌పల్లి పద్మశాలిపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రోజా విరోనికా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. గోపాల్ నాయక్ పాల్గొన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ నమూనాలను అతిథులు ఆసక్తిగా తిలకించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కే. గోపాల్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ఒక శాస్త్రవేత్త దాగి ఉంటారని, నిత్యం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చు కోవడం ద్వారా కొత్త ఆవిష్కరణలు సాధ్య మవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉత్తమ నమూనాలను తయారు చేసిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సృజనాత్మకతను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీధర్, సాధిత్ అలీ, ప్రకాష్ లింగం, షబ్బీర్, అహమద్, రాజు, గోపాల కృష్ణ, ఉమాదేవి, వంశీ, శ్రీధర్, రాములు, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## జిల్లా ఆస్పత్రుల్లో తనిఖీలు: నిబంధనలకు అనుగుణంగా కనీస వసతులు కల్పించాలి

**- మార్చి 4 నుంచి జూన్ 9 వరకు నాలుగు దశల్లో హెల్త్ మిషన్ ఆరోగ్య శిబిరాలు**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక

జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు అనుగుణంగా కనీస వసతులు కల్పించాలని ఆస్పత్రి నిర్వాహకులకు సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించే ఆసుపత్రులను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కార్యాలయంలో జిల్లా వైద్యాధికారుల సమావేశం జరిగింది. వందరోజుల హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మార్చి 4 నుంచి జూన్ 9 వరకు నాలుగు దశల్లో హెల్త్ మిషన్ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్య శిబిరాల్లో చేపట్టే పరీక్షలు: 30 సంవత్సరాల పైబడిన మహిళలకు, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు అసంక్రమిత వ్యాధుల పరీక్షలు రక్తపోటు, మధుమేహం, గర్భాశయ, నోటి, రొమ్ము క్యాన్సర్ల పరీక్షలు క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం గర్భిణీ స్త్రీల పరీక్షలు, పిల్లల తల్లులు పరీక్షలు ప్రత్యేక వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య శిబిరాలు మండల వైద్యాధికారులకు ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి మ్యాక్స్ లైట్లు పెట్టిస్తునారు బోధన్ పట్టణంలో

తెలంగాణ పత్రిక బోధన్ మండలం ఫిబ్రవరి 28..



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మ్యాక్స్ లైట్లు పెట్టిస్తున్న మున్సిపల్ చైర్మన్ పద్మజా శరత్ రెడ్డి బోధన్ పట్టణంలోని రకాస్ పేట్,పాత బోధన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర ఐ మ్యాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించిన మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏ ఈ శ్రీనివాస్, మున్సిపల్ ఎలక్ట్రిషన్స్ , తదితరులు పాల్గొన్నారు.

## గంద్రవాణి గూడెంలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.





మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):

ప్రజా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రారంభించరు. శనివారం రోజు మాడుగులపల్లి మండలం గంద్రవాణిగూడెం గ్రామంలో నూతన నిర్మించిన పలు ఇందిరమ్మ ఇళ్ళు మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం లబ్ధి దారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పాటైన పదేళ్ళ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదల సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుతుంది అని అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సన్న బియ్యం, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, నూతన రేషన్ కార్డులు, రుణమాఫీ, వంటి పథకాలు పెట్టి ప్రతి పేదవారి హృదయాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యదర్శి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట నూతన పంచాయత్ కార్యదర్శిగా బండి అనంత కుమార్ బాధ్యతలు స్వీకారం

దమ్మపేట, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక.



దమ్మపేట గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా బండి అనంత కుమార్ ఈరోజు అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, పన్నుల వసూళ్లు, గ్రామాభివృద్ధి పనుల పర్యవేక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానన్నారు. పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు శుభాకాంక్షలు తెలియజేస్తూ. గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజలతో సమన్వయం పెంచుకుని పనిచేయమని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొని నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ బాయ్స్ గూడూరు పాఠశాల యందు, 6 నుండి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులచే రకరకాల సైన్స్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు రంగోలి కార్యక్రమంలో 30 రకాల సైన్స్ బొమ్మలను రంగులతో అలంకరించారు. 25 రకాల ఎగ్జిబిట్‌లను విద్యార్థులలో కాస్ట్‌లో కాస్ట్ మెటీరియల్ తో తయారుచేసి ప్రదర్శించారు. ముఖ్యంగా రోబో నీటి శుద్ధీకరణ, పంటచేను సంరక్షణ ఫ్యాక్టరీల కాలుష్యాన్ని తగ్గించడం, హైడ్రోజన్ తయారీ, నీటి విద్యుత్ విశ్లేషణ, సోలార్ కంచె మొదలైన ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆలోచన తార్కిక విధానాలను పెంపొందించుకొని భావిశాస్త్రవేత్తలుగా రూపొందాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన గూడూరు గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు చాలా చక్కటి ప్రతిభను ఘనపరిచారని, వివిధ రకాల వస్తువులను ఉపయోగించి చక్కటి ఎగ్జిబిట్లను రూపొందించారని, ఇదే శ్రద్ధను అన్ని సబ్జెక్టులలో కనబరిచి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ ఉపాధ్యాయులు వంగరాజు , ఈ సునీత, పి. హరి శంకర్, మాటేటి శ్రీధర్, అనిల్ కుమార్ లు గైడ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. శరత్ బాబు, గుంటి శ్రీనివాస్, గుర్రాల వెంకటేశ్వర్లు, తోలం సంధ్యారాణి, బి.యాకలక్ష్మీ, బి. సులోచన, ఈ. సంధ్యారాణి, పి. ప్రమీల, రవి కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంటు మీటర్ రీడర్స్ విద్యుత్ యజమాన్యం 30రోజుల పని దినం కల్పించాలి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ పీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు వారి సమస్యల గురించి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్, రాష్ట్ర నాయకులకు వారి సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వటం జరిగినది. విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో మీటర్ రీడర్స్ గా గత 15 సంవత్సరాలపై నుండి విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ తీసుకుంటూ లైన్మెన్ ల కింద పనులు చేసుకుంటూ ప్రాణాలు పణంగా పెట్టి స్తంభాలు ఎక్కి పూర్తి బాధ్యతతో పనులు చేస్తున్నారు. విద్యుత్తు యజమాన్యం వీరిని గుర్తించి మీటర్ రీడింగ్ తోపాటు మిగతా 15 రోజులు 30 రోజులు పని దినాలు కల్పించాలి అన్నారు. వారి యొక్క కోరిక న్యాయమైనది మీటర్ రీడర్స్ వారు రెండవ తారీకు నుండి కరెంటు మీటర్ల రీడింగ్ లు తీయడం బందు చేస్తూ హైదరాబాదులో ధర్నా చౌక్ దగ్గర ధర్నాకు పాల్పడుతున్న కార్మికులకు వెంటనే శ్రీ గౌరవనీయులైన విద్యుత్ శాఖ యజమాన్యం వారు వెంటనే మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులను పిలిపించి వారికి సంబంధించిన న్యాయపరమైన విధులను అప్పగించాలని విద్యుత్ బిసి సంక్షేమ సంఘం కోరడమైనది. విద్యుత్ బిసి సంఘ నాయకులు కోచం మారయ్య, కోటేశ్వరరావు, విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్ యూనియన్స్ నాయకులు మునీర్, శ్రీకాంత్, సైదా, అజయ్ నాయక్, మనసురాలి, కోటేష్, నాగార్జున, కరుణాకర్ రెడ్డి, శ్రీను, వినోద్ కుమార్, రాము, మహేష్, నాగరాజు, ప్రశాంతు, శశిధర్, మేష నాయక్, మల్లేష్, కొంపెల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపాలిటీ ఏరియా 10 వ వార్డ్‌లో ఎక్కడికక్కడ మురికి నీరు నిలిచిపోయింది

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక )





జహీరాబాద్ పట్టణంలోని 10వ వార్డ్‌లో నాలాల కబ్జా చేసి వెంచర్లు చేసి డబ్బులు పోగేసుకున్నారు. శాశ్వతంగా మొరిల్ల నిర్మాణానికి వెంచర్ లో ప్లాట్లు ముందు మురికి కాలువ స్థలాలను ఏర్పాటు చేసిన వారికే పర్మిషన్ ఇయ్యాలి నాలా కబ్జా చేసిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ మురికి కాల్వల నిర్మాణానికి మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చిన జహీరాబాద్ ఆర్డిఓ కి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది కబ్జాకు గురైన నాలాల కబ్జా నుంచి తొలగించి శాశ్వత నిర్మాణానికి తోడ్పడాలని 10 నంబర్ వార్డ్ మహమ్మద్ ఇమ్రాన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కావాలని సమస్యలకు పరిష్కారం చూపాలి అని నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు మున్సిపాలిటీ అధికారులకు కోరడం జరుగుతుంది ఈ మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో కాలనీలో నివసించే ప్రజలకు అనేక వ్యాధులు వస్తున్నాయి కాబట్టి తక్షణమే మురికి కాల్వలను నిర్మాణం పూర్తి చేయాలి అలాగే ఇరిగేషన్ అధికారులతో మున్సిపాలిటీ అధికారులు సాంప్రదించి గతంలో ఉన్న నాలా నక్షలో ఉన్నట్టుగా మురికి కాలువ నిర్మాణం చేస్తే గాంధీనగర్ కాలనీ గుల్షన్ నగర్ కాలనీ సలాం నగర్ కాలనీ జమాలి కాలనీ శాశ్వత పరిష్కారం చూపేలా మున్సిపాలిటీ అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలి మరియు సీసీ రోడ్ల నిర్మాణం విద్యుత్ దీపాలు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలి.

# మత్స్య సహకార సంఘం మహాసభ నిర్వహణ

**- సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, మరియు వార్డ్ నెంబర్లుకు సన్మాన కార్యక్రమం**

వేములపల్లి, ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక)



వేములపల్లి మండల కేంద్రంలో శనివారం మత్స్య సహకార సంఘం మహాసభను అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానికంగా ఉన్నటువంటి సంఘ అధ్యక్ష కార్యదర్శులు, సంఘ సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సభలో 2024 నుండి 2026 వరకు స్థానికంగా ఉన్నటువంటి రెండు చెరువులలో పట్టినటువంటి చేపల పట్టకము మరియు అమ్మకముల వివరాలను సంఘ సభ్యులకు తెలియపరచడం జరిగింది. అంతేకాకుండా చెరువులలోని చేపలు అంతుచిక్కని వ్యాధితో చనిపోవడం జరుగుతుందని రాబోయే రెండు నెలల్లో చెరువు నీటిని బయటికి తీసి చేపల మొత్తం పట్టుబడి చేయాలని సంఘ సభ్యులంతా తీర్మానించుకోవడం జరిగింది. సంఘం ఆధ్వర్యంలో గత రెండు నెలల క్రితం నూతనంగా గెలిచినటువంటి స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య మరియు వార్డు సభ్యులను సన్మానించుకోవడం జరిగింది.

# గ్రామ అభివృద్ధికి గ్రామసభ మూలం

- గ్రామసభకు అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి ఎమ్మెల్యే జారె
- గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 28, తెలంగాణ పత్రిక.

గ్రామ అభివృద్ధికి గ్రామసభ ప్రధానమని మూకమామిడి గ్రామ సభ లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.మూకమామిడి గ్రామ పంచాయతీ లో స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ.గ్రామ అభివృద్ధికి గ్రామసభ ప్రధానమని.గ్రామసభ నిర్వహించడం గ్రామ అభివృద్ధికి ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకునే ఒక రచ్చబండ లాగా ప్రజలకు ఉపయోగపడాలి.ప్రతి గ్రామ సభకు అన్ని శాఖ అధికారులు హాజరుకావాలని అధికారులను ఆదేశించారు.గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులు అన్ని శాఖ అధికారులకు పంపాలని స్థానిక అధికారులకు సూచించారు. దరఖాస్తులు అధికారులు తీసుకొని పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సర్పంచులు ఎన్నిక జరిగిన తర్వాత నియోజక వర్గంలో మొదటి గ్రామసభ అని ఈ గ్రామ సభకు ఆహ్వానించినందుకు స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ని అభినందించడం జరిగింది.అనంతరం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.మన గ్రామపంచాయతీ లో సమస్యలను గుర్తించడానికి గ్రామంలో ఉన్న ప్రజలందరూ కలిసి ఉరి సమస్యలపై చర్చించుకోవడానికి ఒక చక్కటి అవకాశం.గ్రామ అభివృద్ధికి గ్రామసభ దోహదపడుతుందని.గ్రామసభ కు పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు హాజరై వారి వారి గ్రామ సమస్యలు తెలపలున్నారు. ప్రధాన సమస్యలుగా గ్రామాలలో సిసి రోడ్లు,విద్యుత్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు,మంచి నీటి పై దరఖాస్తులు రావడంతో స్థానిక ఎమ్మెల్యే దృష్టికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.చేతులమీదుగా ఉపాధిహామీ పనిముట్లు ఉపాధి హామీ కూలీలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ.రైతులందరూ ఈ ఫార్మా రిజిస్టర్ చేయించుకోవాలని పంట నమూనా,రైతు బీమా, రైతు భరోసా,ఆన్లైన్లో యూరియా బుకింగ్ వంటి పథకాల గురించి వివరించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ శాఖ లో ఉన్న స్కీములు రైతులకు ప్రజలకు ఉపయోగపడే ఇన్సూరెన్స్ పాలసీల గురించి పోస్టల్ శాఖ అధికారులు వివరించారు.ఎన్ఆర్ఈజీఎస్ లో ఉపాధి హామీ పనుల గురించి




ఎన్ఆర్ఈజీఎస్ డిపార్ట్మెంట్ నుండి టెక్నికల్ అసిస్టెంట్ మాట్లాడారు. రెవిన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్వాడీ శాఖల నుండి సమస్యలను గ్రామసభలో వివరించారు. గ్రామసభకు ఐకెపి, డ్వాక్రా గ్రూపు సంబంధిత శాఖ అధికారులు పాల్గొనక పోవడంతో సర్పంచ్ వివరణ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఎమ్మార్వో భాగ్యలక్ష్మి,ఎంపీఓ వెంకట్,ఆర్డబ్ల్యూఏఈ వరప్రసాద్,ఆర్ఐ బి బద్రు నాయక్, జగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ కుంజ వినోద్, ములకల పల్లి మండల మాజీ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల అంజి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మూకమామిడి మాజీ ఎంపిటిసి తాటి తులసి, పంచాయతీ కార్యదర్శి కేసుపాక శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కురసం సీత వార్డు మెంబర్లు బచ్చల చైతన్య కుమారి భూక్య అశోక్ భూక్య మంగమ్మ తనం పావని పిసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పోడియం ప్రేమ్ కుమార్, సున్నం వీరస్వామి మరియు ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది మాలోత్ రవీందర్ కీసరి రామజోగి,గడ్డం రాజబాబు అంగన్వాడీ టీచర్లు సవలం రాధ,రవ్వ వసంత రమాదేవి,విజయ,జయమ్మ,మహాలక్ష్మి,కార్యకర్తలు,ఆశ వర్కర్లు మరియు గ్రామ పెద్దలు కోర్సా పాపారావు,పాయం రాజులు,కీసరి వెంకట్రావు,సున్నం వీరస్వామి సున్నం రాజులు, అనంతుల సత్యనారాయణ తమ్మిశెట్టి శ్రీను పంచాయతీ యువకులు మెచ్చ నగేష్,రింగు బాలకృష్ణ,పూనం వినోద్ తదితర గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు ముందస్తుగా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

మార్చి 27, 28 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం, మహా పట్టాభిషేక ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు ముందస్తుగా అప్రమత్తమై, పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. రేపు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లపై సమీక్షించనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాలు, క్యూలైన్లు మరియు కళ్యాణ వేదిక వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి కుళాయిలు, వాటర్ ప్యాకెట్ల సేకరణ వంటి పనులను ముందస్తుగానే పూర్తి చేయాలని, ఆలయ ఈవో దామోదర్ రావు పర్యవేక్షణలో విద్యుదీకరణ, ఆలయ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం వైద్య ఆరోగ్య శాఖ క్యూలైన్ల వద్ద వైద్య శిబిరాలను, అవసరమైన మందులు మరియు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని, ఏరియా ఆసుపత్రిలో అత్యవసర విభాగాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ వారు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, పోలీస్ ట్రాఫిక్ విభాగాలు సమన్వయం చేసుకొని వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెక్టార్లను ఇప్పుడే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



భక్తుల వసతి కోసం ఆన్లైన్ బుకింగ్, టికెట్ విక్రయాల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని, ఉత్సవ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా భక్తులకు భక్తి పరిపూర్ణమైన అనుభూతిని అందించేలా అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కామారెడ్డి జిల్లాలో పర్యటించిన ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్

కామారెడ్డి ,ఫిబ్రవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లాపిట్లం మండలం, బుర్నాపూర్ , గాంధారి మండలం గండిపేట్ గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పిట్లం మండలం బుర్నాపూర్ మార్కెట్ యార్డ్ కు చేరుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మెన్ ను అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సంబంధిత అధికారులు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం బుర్నాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పై ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభ్యర్థనలు సంక్షేమ కార్యక్రమాల అమలు పై వివరాలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా చైర్మన్ కి వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఈ సందర్భంగా బుర్నాపూర్ గ్రామపెద్దల తో మార్చి 9వ తేదీన ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గండిపేట్ గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సర్పంచ్ , ఉపసర్పంచ్ సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పరస్పర సహకారం, సమన్వయం పాటించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, రహదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టి గండిపేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తహసీల్దార్ లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి జాతరకు హాజరు కావాలి





వేములపల్లి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక:-

ఆదివారం నుంచి ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతరకు హాజరు కావాలని శనివారం తెలంగాణ పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మరియు సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత మరియు కొంతమంది నాయకులకు రామలింగేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రికను దేవాలయ కమిటీ చైర్మన్ విద్యాసాగర్ సర్పంచ్లు ఎలికట్టి భరత్, పిల్లల సందీప్, బంటు చొక్కాయి గౌడ్ అందజేశారు కార్యక్రమంలో వేద పండితులు సతీష్ శర్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## కంపచెట్లను తొలగింపు



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 28 ఫిబ్రవరి 2026

మండల పరిధిలోని నాగసానిపల్లిలో శ్మశాన వాటికలో ఉన్న కంపచెట్లను సర్పంచు సుజాత రాజశేఖర్ యాదవ్ జేసీబీతో తొలగించారు. అలాగే ఇటీవలే గ్రామంలో కరెంటు వోల్టేజ్ సమస్య ఉన్నందున నూతన ట్రా న్స్ఫార్మర్ మంజూరు చేయించి ఫిట్టింగ్ చేయించామని తెలిపారు. సమస్యను తీర్చిన సర్పంచును గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్, రాములు, పరుశురాం, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఇటిక్యాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



రాయికల్ ఫిబ్రవరి 28( తెలంగాణ ప్రతిక):



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శనివారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పండితులు కల్యాణాచార్యులు రామకృష్ణ చార్యులు,కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి తులాభారం నిర్వహించారు. గ్రామ ప్రజల సౌజన్యంతో భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవల్లి సేవా సమితి 15 మంది సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నిరటి సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి,రఘునాథ్, వేణు, శ్రీనివాస్, చిన్నలింబాద్రి, లక్ష్మయ్య, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




రాయికల్ ఫిబ్రవరి 28(తెలంగాణ ప్రతిక):

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ పరిశోధనాత్మక భావనలను పెంపొందించుకోవాలని సూచించారు. సర్ సి.వి. రామన్ చేసిన పరిశోధనలు భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకువచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు అయిత శ్రీలక్ష్మి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్వేత, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.

## బానోత్ నరేష్ ను సన్మానించిన గ్రంథాలయం చైర్మన్



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు చదివి సింగరేణి కాలరీస్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ సింగరేణి కాలరీస్‌గా ఉద్యోగం సంపాదించిన సంపాదించిన బానోత్ నరేష్ ని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఘనంగా సన్మానించారు కష్టపడి చదివిన వారికి భవిష్యత్తు ఉంటుందని ప్రతి నిమిషం మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలియజేశారు కార్యదర్శి కే కరుణ కుమారి మాట్లాడుతూ పట్టుదలతో చదివితే తప్పకుండా ఉన్నత స్థానంలో నిలుపుతుందని ఉద్యోగం సాధించిన నరేష్ నీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్ గ్రంథ పాలకురాలు జి మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

- ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం
- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

కామారెడ్డి, ఫిబ్రవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన చాకలి శివకుమార్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థి పరీక్షల పట్ల భయంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఏదైనా పరీక్ష ఫెయిల్ అయిన మరొకసారి రాసుకునే అవకాశం ఉన్నదని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని విడనాడి ధైర్యంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కళాశాల అధ్యాపకులను, తల్లిదండ్రులను సంప్రదించాలని, అంతేకాని ఆత్మహత్యలు చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని అన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 28 ఫిబ్రవరి 2026

శ్రీరంగాపూర్ పట్టణ పరిధిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీరంగాపురం నందు క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి కొన్ని సైన్స్ ప్రయోగాలను విద్యార్థుల చేత ప్రదర్శింప చేశామని, ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జ్యోతి అధ్యక్షతన సాయంకాలం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోత్సవం చేయడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేయడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# బాన్సువాడ వెళ్తున్న ఎమ్మెల్యేల అరెస్ట్

కామారెడ్డి, ఫిబ్రవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ మేరకు సదాశివనగర్ మండలం పద్మాజీవాడ ఎక్స్రోడ్ వద్ద పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కామారెడ్డిలో బీజేఎల్పీ సమావేశం అనంతరం బాన్సువాడకు బయలుదేరిన బీజేపీ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**బాన్సువాడ తెలంగాణలోనే ఉందా వేరే దేశంలో ఉందా**

ఈ సందర్భంగా అరెస్ట్ అయిన ఎమ్మెల్యేలు మాట్లాడుతూబాన్సువాడ తెలంగాణలోనే ఉందా.. లేక ఇతర దేశంలో ఉందా అని ప్రశ్నించారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణలో మరో నిజాం పాలన సాగుతుందంటూ మండిపడ్డారు. బాన్సువాడలో హిందువుల మీద అఘాయిత్యాలు, లాఠీఛార్జీ, యువత పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాలను పరమర్శించాలని, పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయని, ఇప్పటివరకు బెయిల్ రాలేదన్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పేందుకు బాన్సువాడకు వెళ్తుంటే అడ్డుకోవడం శోచనీయమని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. తాము అనుమతించినప్పుడే వెళ్లాలని పోలీసులు చెప్పడం



చూస్తుంటే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏ విధంగా పని చేస్తుందో అర్థం అవుతుందన్నారు. గతంలో రజాకార్ల పాలన గురించి విన్నామని, ఇప్పుడు చూస్తున్నామని వ్యాఖ్యానించారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ హిందుగాళ్లు బొందుగాళ్లు అంటే ఎలా బుద్ధిచెప్పారో భవిష్యత్తులో కాంగ్రెస్ కు కూడా అదే విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# కేజీవిబి స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ





- ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల కేంద్రంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం ప్రత్యేక అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆకస్మిక తనకిలో భాగంగా మాడుగుల పల్లి మండల కేంద్రంలో గల కేజీవీబీ స్కూల్ సందర్శించడం జరిగింది. అక్కడ పిల్లల యొక్క చదువు మరియు హాస్టల్ వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ.వంశీధర్, కార్యాలయపు సిబ్బంది మరియు కేజీవీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో పాడే గేదె మృతి

వేములపల్లి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక:-

వేములపల్లి మండల పరిధిలో తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన లేకిరెడ్డి సంజీవరెడ్డి కు చెందిన పాడి గేదెను పొలానికి తీసుకెళ్తుండగా గ్రామంలోని రహదారికి పక్కగా ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టు వైరుగా ఉన్నది తీగ తగలడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేద విలువ రూ.60 వేలు ఉంటుందని తెలిపారు. గేదె విద్యుదాఘాతంతో మరణించిన విషయం తెలుసుకొని పశు వైద్యదికారులు , విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని విచారణ చేశారు.



## ఆమనగల్లు శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర రేపటి నుండి ప్రారంభం







- అగ్నిగుండాలు నంది వాహన సేవ ప్రత్యేక ఆకర్షణ
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు
- క్రీడలకు మారుపేరుగా నిలిచిన జాతర
- దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 28:(తెలంగాణ పత్రిక):-

కాకతీయ కాలం నుండి ప్రసిద్ధి గాంచిన కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం పేరుగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర రానే వచ్చింది. రాష్ట్రంలోనే నాలుగో జాతరగా గుర్తింపు పొందిన జాతరగా నిలిచింది. రేపటి నుండి జాతర హట్టసంగా ప్రారంభం కానుంది గణపతి పూజతో ప్రారంభమై నాలుగు రోజులపాటు జాతర జరగనుంది. ఈ జాతర పురాతన కాలం నుండి క్రీడలకు మారుపేరుగా నిలిచింది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కృపను పొందనున్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జాతరను ఆదివారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి పట్టాహాసంగా ప్రారంభించనున్నారు. జాతర రెండో రోజు గణపతి పూజ ధ్వజరోహణం సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఎదుర్కోలు నిర్వహించడం జరగనుంది మూడోరోజు సాంస్కృతి కార్యక్రమాలు స్వామి వారి కళ్యాణం వైభవంగా గ్రామ పురోహితులు నారాయణ సూరి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ శివపార్వతుల కళ్యాణం కమనీయంగా జరగనుంది జాతర నాలుగవ రోజు అగ్నిగుండాలు శ్రీ భద్రకాళి అమ్మవారికి బోనాలు శర్మ సన్మార్పించడం జరుగుతుంది. జాతరలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. శివపార్వతుల కళ్యాణంలో దంపతురు పాల్గొని స్వామివారి కృపను పాలుపంచుకుంటారు. కళ్యాణంలో ఇరువురు దంపతులు ఒకరికొకరు తీర్థప్రసాదాలు దేవాలయ ప్రాంగణంలో పురాతన కాలం నుండి అగ్గిగుండాలు నిర్వహించటం అనవైతిగా నిలిచింది భక్తులు పెద్ద ఎత్తున అగ్నిగుండాల నుండి వెళ్లడం నంది వాహన సేవను పట్టుకొని భక్తులు కోరిన కోరికలు తీరాలను మొక్కులు తీర్చుకుంటారు. అలాగే జాతరలో కాబట్టి ఎడ్ల పందాలు, క్యారమ్స్, కోలాటం చెస్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను నగదు అందిస్తారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులు సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వం సిద్ధం చేశామని తెలిపారు. జాతరకు వచ్చే క్రీడాకారులు సకల సౌభాగ్యాలు కార్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు గుట్ట పరిసర ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ పందోబస్తు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం మిర్యాలగూడ వయా భీమారం ఐదు నిమిషాల పాటు బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు రాష్ట్రంలోని శ్రీ రామలింగేశ్వర జాతర నాలుగు స్థానంలో పెద్ద జాతరగా నిలిచిందని అభిప్రాయ పడ్డారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయం సుందరంగా మారులు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు స్థానిక ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి మంత్రుల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు కులాలకు మతాలకతీతంగా జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.